


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్


పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న
ప్రైవేటు విద్యా సంస్థలు
నియంత్రణ చేయడంలో
విద్యాధికారులు విఫలం

2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:68 | ఎడిటర్. బి. వెంకన్న | మంగళవారం,జూన్24,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## సబ్సిడీ సిలిండర్ డబ్బులు ఎప్పుడు పడతాయి..?

**మూడు నెలలుగా లబ్ధిదారుల ఖాతాల్లో రాయితీ మొత్తం జమ కావడం లేదు.**



**తెలంగాణ పత్రిక బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో ముఖ్యమైన పథకం మహాలక్ష్మి పథకం ఈ పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. గృహ వినియోగదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడం,పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. లబ్ధిదారులు మార్కెట్ ధరకే గ్యాస్ సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సి ఉండగా,ఆ తర్వాత రూ.500 మినహా మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలోకి నేరుగా సబ్సిడీ రూపంలో జమ చేస్తుంది. సంవత్సరానికి

➤ మిగతా 2వ పేజిలో..

## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, జూన్23 తెలంగాణ పత్రిక :**
రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర

➤ మిగతా 2వ పేజిలో..

## కేబినెట్‌లో కుర్మలకు స్థానం కల్పించాలి


**గాంధీభవన్ ముందు గొర్రెకాపరుల నిరసన**

**హైదరాబాద్, జూన్ 23 తెలంగాణ పత్రిక :** తెలంగాణ క్యాబినెట్, పీసీసీ కార్యవర్గంలో కుర్మ, యాదవ సామాజిక వర్గాలకు స్థానం కల్పించాలని కోరుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వినూత్న నిరసన చేపట్టింది. హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్, పీసీసీ కార్యవర్గంలో కుర్మ, యాదవ సామాజిక వర్గాలకు స్థానం కల్పించాలని కోరుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వినూత్న నిరసన చేపట్టింది. గొర్రెల కాపరులు లారీలో గొర్రెలు, మేకలతో గాంధీభవన్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. సంక్షేమ సంఘం నేత శ్రీహరి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసే వరకు తమ నిరసన కొనసాగుతుందని నేతలు తెలిపారు. పోలీసులు ఉన్నా గాంధీభవన్‌లోకి లారీ రావడంపై పలువురు కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు


**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్,జూన్ 23 తెలంగాణ పత్రిక:** తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వీళ్లకు రేషన్ కట్

**తెలంగాణ పత్రిక బ్యూరో:**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రేషన్ కార్డుల విషయంలో పారదర్శకత పెంచి అనుమానాస్పద లబ్ధిదారులను తప్పించాలని చూస్తోంది.దీని కోసం ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే చేపట్టింది.వాటి ఆధారంగా కొందరు లబ్ధిదారులను తప్పించాలని నిర్ణయానికి వచ్చింది.రేషన్ కార్డు లబ్ధిదారుల్లో చాలా మందికి ప్రభుత్వం ఇచ్చే రేషన్ కంటే దాని వల్ల వచ్చే ఇత ప్రయోజనాల కోసమే చూస్తుంటారు.అందుకే అలాంటి వారు రేషన్ కార్డు తీసుకున్నా రేషన్ సరకులు మాత్రం తీసుకోరు.ఇలా ఆరు నెలలుగా రేషన్ తీసుకోని జాబితాను కేంద్రం గుర్తించి తెలంగాణ ప్రభుత్వానికి పంపించింది.ఈ లిస్ట్ ను రాష్ట్రప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపించింది. రాష్ట్రవ్యాప్తంగా 76 వేల మందికిపైగా ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదని తేలింది. ఇలాంటి సమస్యలు ఉన్న వారు ఎక్కువమంది హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జిల్లాల్లోనే ఉన్నారు.ఈ లిస్టులో ఉన్న వారిపై స్థానిక అధికారులు విచారణ చేపట్టారు. ఫైనల్ జాబితాను జిల్లా అధికార యంత్రాంగానికి ఇచ్చారు. ఇప్పుడు పూర్తి జాబితా పౌరసరఫరాల అధికారుల వద్ద ఉంది.ఆరు నెలలుగా రేషన్ ఎందుకు తీసుకోవడం లేదు.ఇక్కడే ఉన్నారా లేకుంటే వేరే ప్రాంతాల్లో ఉంటున్నారా,సమస్య ఎక్కడ ఉందనే విషయాలపై ఆరా తీస్తారు. అసలు రేషన్ కార్డు పొందేందుకు వాళ్లు అర్హులేనా లేకుంటే అనర్హులా అనేది తేల్చారు.క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి అయిన తర్వాత పై నుంచి వచ్చిన జాబితాను స్క్రూట్నీ చేశారు.క్షేత్రస్థాయిలో విచారణ తర్వాత వచ్చిన ఫైనల్




జాబితా ఆధారంగా పౌరసరఫరా అధికారులు చర్యలు తీసుకుంటారు.వారికి ఇస్తున్న రేషన్ను కొద్ది రోజుల్లోనే ఆపేస్తారు. ఇప్పుడు గుర్తించిన లిస్టో చాలా వరకు డబుల్ ఎంట్రీ ఉందని, చనిపోయిన వాళ్లు, వలస వెళ్లిపోయిన వాళ్లు కూడా ఉన్నట్టు గుర్తించారు.

## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

- నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం
- నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్
- వాతావరణ విభాగం హెచ్చరిక

**హైదరాబాద్,జూన్ 23 తెలంగాణ పత్రిక :**
హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ


**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, జూన్ 23 తెలంగాణ పత్రిక :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

**ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఇసి**

**హైదరాబాద్, జూన్23 తెలంగాణ పత్రిక :** ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు




నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది.

## ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

- గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
- కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
- రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జూన్ 23 తెలంగాణ పత్రిక :** గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది.

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

- రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
- హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
- 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**నిజామాబాద్, జూన్23 తెలంగాణ పత్రిక :** బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వీళ్లకు రేషన్ కట్

**మొదటిపేజీ తరువాయి..** 12 సిలిండర్లకు మాత్రమే ఈ సబ్సిడీ వర్తిస్తుంది. అయితే ఈ మధ్య కాలంలో లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ విడుదల ఆలస్యమవుతోంది.గత మూడు నెలలుగా లబ్ధిదారుల ఖాతాల్లో రాయితీ మొత్తం జమ కావడం లేదు, సుమారు రూ.150-180 కోట్ల వరకు నిధులు విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.915 ఉండగా,లబ్ధిదారులు మొత్తం చెల్లించి సిలిండర్ తీసుకుంటున్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రూ.375 సబ్సిడీని జమ చేయాలి.దీనికి కేంద్ర రాయితీ రూ.40 కలిపి,లబ్ధిదారులు సిలిండర్‌కు పెట్టే ఖర్చు రూ.500 అవుతుంది.అయితే మూడు నెలలుగా రాష్ట్ర సబ్సిడీ నిలిచిపోవడంతో వినియోగదారులు పూర్తి మొత్తాన్ని తమ చేతి నుంచి చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా,రేషన్ కార్డుల ఆధారంగా 39.57 లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించబడ్డారు.ఏడాదికి రెండు కోట్లకు పైగా సిలిండర్లకు రాయితీ ఇవ్వాల్సి ఉంటుందని అంచనా ఇందుకోసం బడ్జెట్‌లో రూ.855.22 కోట్లు కేటాయించినప్పటికీ నెలకు సుమారు రూ.80 కోట్లు జమ కావాల్సిన చోట గత మూడు నెలలుగా నిధులు విడుదల కాలేదు.దీంతో మహాలక్ష్మి రూ.500 గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన వారోత్సవాలు:

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్23జూన్ ( తెలంగాణ పత్రిక)**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా వారోత్సవాలు భాగంగా ఈనెల20 నుండి 26 వరకు మిషన్ పరివర్తన , నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వేణుగోపాల్ మరియు లోకల్ బాడీస్ విద్యాచందన ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమం గురించి తెలిపారు . ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన అధ్యక్ష తన జిల్లా అధికారులు మరియు లైన్ డిపార్ట్మెంట్స్ పాల్గొనడం జరిగింది . మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే పాడు చేయవు అవి మీ సామర్థ్యాన్ని నశింపజేస్తాయి .మాదకద్రవ్యాల పై విద్యార్థులకు మరియు యువకులకు జిల్లా నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లో , కళాశాలలో మాదకద్రవ్యాలపై వాటి వినియోగం ప్రభావం దుష్ఫలితాలు విరివిగా ప్రచారం చేయాలని యువత మాదకద్రవ్యాలకు లోను కాకుండా చూసే బాధ్యత ప్రతి వారిపై ఉన్నదని తెలిపారు . మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి జిల్లా నందు డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ దక్షిత ఫౌండేషన్ వారి ద్వారా భద్రాచలం లో ఏర్పాటు చేయబడిందని ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే వారికి సూచనలు సలహాలు ,మందులు ఇచ్చి వారిని మత్తు నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తారు . జిల్లా నందు హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించి అక్కడి నుండి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు రవాణా కాకుండా చూసే బాధ్యత పోలీసులకు, ఎక్సైజ్ వారికి కాకుండా అరికట్టాల్సిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా తెలియ జేశారు. బానిసలైన వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారాన్ని అందిస్తే సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు . "మాదకద్రవ్యాల వినియోగం – ఆరోగ్యంపై ప్రభావాలు "పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు .ప్రతి పాఠశాల , కళాశాల నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డ్రగ్ ఫ్రీ జిల్లాగా తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన , రెవిన్యూ డివిజన్ అధికారులు మధు , దామోదర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్ , జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర చారి , జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు ,ఎస్సీ వెల్ఫేర్ అనసూయ , బీసీ వెల్ఫేర్ ఇందిరా మైనార్టీ వెల్ఫేర్ సంజీవరావు , ఎక్స్చేంజ్ పోలీస్ సిఐ కరంచంద్ , వరప్రసాద్ ,నరేష్ పాల్గొన్నారు

## పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గద్ద జ్యోతి



**నర్సంపేట జూన్ 23 తెలంగాణ పత్రిక**
నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గద్ద జ్యోతిని నియమిస్తూ నియామక పత్రాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ..ఈ సందర్భంగా గద్ద జ్యోతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు..ఈ నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ధోని కీర్తన, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, జోష్నా, తదితరులు పాల్గొన్నారు..

# పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

**మొదటిపేజీ తరువాయి..** నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

# రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

**మొదటిపేజీ తరువాయి..** గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## మాజీ జెడ్పిటిసి నీ పరామర్శించిన ప్రణవ్..





**హుజురాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)**
సోమవారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశ లింగం సోదరి గజలే రాజేశ్వరి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన వోడతల ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వారి వెంట కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్,పొన్నగంటి పుల్లూరి సదానందం,ఎర్రం సతీష్ రెడ్డి, సాయిని రవి, దేశిని సదానందం, శ్రీపతి నరేష్, మేడిపల్లి రవి, నాగరాజు, ప్రణవ్, సదానందం, శీను, సజ్జు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పై రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష



**మాచర్ల పుల్కల్ జూన్ 24 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేల అక్రమాలను అడుగడుగునా ప్రశ్నిస్తున్నందుకే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధిస్తున్నారని పుల్కల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల విజయ్ కుమార్ విమర్శించారు, శంషాబాద్ ఎయిర్పోర్టులో కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం వేయమని సోమవారం మాచర్ల ఒక ప్రకటనలో ఖండించారు, ఏడాదిన్నరగా రేవంత్ రెడ్డి పాలన వైఫల్యాలపై నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిని అణచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని నెలల నుండి కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు, ఇందిరమ్మ రాజ్యం తెస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఎమర్జెన్సీ పాలన తెచ్చారని విమర్శించారు, ప్రశ్నించే గొంతులపై అణచివేత చర్యలతో ప్రజాక్షేత్రంలో అబసుపాలుతున్నాడని పాలన వైఫల్యాలు దారునలను కప్పిపుచ్చు కొనేందుకు అడ్డగోలు అరాచకాలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు, రేవంత్ రెడ్డి చిల్లర చేష్టలు పనికిరాని కేసులు బి.ఆర్.ఎస్ నేతల సంకల్పాన్ని ఎప్పటికీ దెబ్బతీయ లేరని స్పష్టం చేశారు ,రేవంత్ రెడ్డి నియంత పాలనపై పోరాడుతూనే ఉంటామని మాచర్ల హెచ్చరించారు ,అరెస్ట్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ ఒలంపిక్స్ డే సందర్భంగా ఒలంపిక్ రన్..



**సంగారెడ్డి జూన్ 23 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.....**
సంగారెడ్డి లోని ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ వరకు ఒలంపిక్ రన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఖాసీంపేట్ డి సి సి బి వై చైర్మన్ మాణిక్యం, క్రీడజ్యోతిని వెలిగించారు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ ఎంఈఓ విద్యాసాగర్, ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్ ఉన్నారు.
యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి అంతర్జాతీయంగా రాణించాలి.
ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మాట్లాడుతూ క్రీడాకారులకు అంతర్జాతీయ ఒలంపిక్స్ డే శుభాకాంక్షలు తెలిపిన సమాజంలోని నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపస్తూ తమ ప్రతిభతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన తెలిపారు. అనంతరం పట్నం మాణిక్యం మాట్లాడుతూ ఒలంపిక్స్ డే సందర్భంగా ఒలంపిక్స్ రన్ ప్రారంభం చేయడం జరిగినది ఒలంపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్స్ నిర్వహించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడ నైపుణ్యం చదువుతోపాటు ఉండాలని ఆయన తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అలాగే క్రీడలు నేర్చుకుంటే చదువు కూడా బాగా వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, హరి, కిషన్, హనుమంత్ గౌడ్ పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీకి పిలుపు



**కామారెడ్డి ,జూన్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
రాష్ట్రవ్యాప్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టిస్తోంది. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడంతో కామారెడ్డి అడ్డాగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపణలు వినిపించాయి. తమ ఫోన్లు ట్యాపింగ్?కు గురయ్యాయని కామారెడ్డి కాంగ్రెస్ నేతలు కూడా గతంలో చెప్పడంతో ఇప్పుడు వారికి పోలీసుల నుంచి పిలుపు వస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్ దేవరాజ్ గౌడ్?కు సిట్ నుంచి పిలుపు రాగా తాజాగా ఇటీవల టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియామకమైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని వాంగ్మూలం ఇవ్వడానికి రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ నుంచి పిలుపు వచ్చింది.

### 'కాళేశ్వరం' విచారణలో కీలక మలుపు

దీంతో బుధవారం ఆయన తన వాంగ్మూలం ఇచ్చేందుకు వెళ్లనున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో నాటి బీఆర్ఎస్ నాయకులలో టెన్షన్ మొదలైందన్న ప్రచారం సాగుతోంది. కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీ అడ్డాగా ట్యాపింగ్ చేశారని ఆరోపణలున్నాయి. బీఆర్ఎస్ నాయకులకు ఈ బాధ్యత అప్పగించినట్లుగా అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ప్రస్తుతం కామారెడ్డి నుంచి ఇద్దరికి సిట్ నుంచి పిలుపు రావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం బీఆర్ఎస్ నాయకుల మెడకు చుట్టుకుంటుందా అనే చర్చ సాగుతోంది.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు నియంత్రణ చేయడంలో విద్యాధికారులు విఫలం

**ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ నాయక్**

**కామారెడ్డి ,జూన్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నడుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు రిజిస్ట్రేషన్



విత్‌ఔట్ రిజిస్ట్రేషన్ తో సంపాదన ధ్యేయంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపించడం జరుగుతుంది కొంతమంది విద్యాసంస్థల పనిచేస్తున్న అధికారులు సూచన మేరకు ప్రైవేటు విద్యాసంస్థలు గల్లీ గల్లీకి పుట్టుకొస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక విద్యా సంస్థను స్థాపించాలంటే అనేక నియమాలు నిబంధనలు పాటించాల్సి ఉంది. విద్య హక్కు చట్టం 2005 చెప్పిన నిబంధనల ప్రకారం సొంత బిల్డింగు డిగ్రీతోపాటు బిఈడి చేసిన, ప్లే గ్రౌండ్ విశాలమైన గదులు ఒక క్లాసులో 30 మంది మించకుండా విద్యార్థులు కలిగి ఉండాలి. స్కూల్ ఆవరణలో పిల్లలకు బాత్రూంలో కావాల్సిన జనరల్ నాలెడ్జ్ వివరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిబంధన మేరకు ఫీజుతోపాటు 25 శాతం మంది పిల్లలకు ఫ్రీగా విద్య చెప్పాల్సింది నిబంధనలు పొందుపరచడం జరిగింది.

ప్రభుత్వం చెప్పిన నిబంధనలకు కాగితాలపై చూపించి కొంతమంది అధికారులకు ప్రలోభ పరచుకొని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పైన చెప్పిన వాటిని గాలికి వదిలేసి మొత్తం బాల ఇష్టానుసారంగా ఫీజులు కార్పొరేట్ స్థాయిని మించిపోయి వసూలు చేస్తూ పేద పిల్లలు అంటూ చెపుతూ కొంతమంది చూపించి వాళ్ళ దగ్గర కూడా రక్తం పిండినట్టు తల్లిదండ్రుల దగ్గర ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇదేమి ఇదేమిటని కొంతమంది తల్లిదండ్రులు ప్రశ్నిస్తే మీ పిల్లలకు తీసి ఇచ్చి పంపించేస్తాం ఎవరికి చెప్పుకుంటావో చెప్పు ఏం చేసుకుంటావో చేసుకో అని సమాధానం చెప్పినట్టు కొంతమంది తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్లో నిబంధనలు మాత్రం మా చేత్తో చెప్పు చేతుల్లో నడవాలని బుక్స్ నోట్ బుక్స్ బెల్టు టై బ్యాచ్ టైమింగ్ బుక్ అన్ని వేలకు వేలు వసూలు చేసుకొని పనికిరాని వస్తువులు కూడా అదనంగా వసూలు చేసి తల్లిదండ్రులపై మోయలేని భారాన్ని మోపుతున్నారు. నిద్రమత్తులో ఉన్న జిల్లా అధికారులు మత్తు వదులుకో వదిలిచ్చి విద్యాసంస్థలపై దాడులు చేసి నియంత్రణ చేయవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై విధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు సంఘాల హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు ప్రత్యేక బస్సు సేవ: జూన్ 27న ప్రయాణం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23: నిజామాబాద్ భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్ నుండి యాదగిరిగుట్ట మరియు స్వర్ణగిరికి ప్రత్యేక బస్సు సేవను జూన్ 27వ తేదీన ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ నిజామాబాద్-2 డిపో మేనేజర్ సాయన్న తెలిపారు.ఈ బస్సు ఉదయం 5 గంటలకు నిజామాబాద్ డిపో నుంచి బయలుదేరి, యాదగిరిగుట్ట,స్వర్ణగిరి దర్శనం అనంతరం మరుసటి రోజు ఉదయం 5 గంటలకు తిరిగి నిజామాబాద్ చేరుకుంటుంది.ప్రయాణ టికెట్ ధర పెద్దలకు: 1,400పిల్లలకు: ?1,050 / హయాత్రలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని,ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి.



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 23. పోతంగల్ మండల కేంద్రంలో బలిదాన్ దివస్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కల్లూరి హనుమాండ్లు (బజరంగ్) జిల్లా కౌన్సిల్ మెంబర్ మక్కయ్య బాన్సువాడ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ నాగం సాయిలు నాగభూషణం అశోక్ వెంక గౌడ్ శంకర్ వెంకన్న రామన్న లక్ష్మణ్ పటేల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు నీడ వారికి తోడు - ఆ చెట్టే వారి గూడు.



పినపాక,, జూన్ 23(తెలంగాణ పత్రిక) ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతతో పనిచేయాలనే ప్రభుత్వ సంకల్పం.... అధికారులు, స్థానిక నేతల పనితీరు వలన ఇందిరమ్మ ఇళ్ల పథకం యొక్క లక్ష్యం నీరు గారి పోతుందని వివిధ గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎల్ 1 కేటగిరీలో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలం ఉండి నిలువ నీడలేని వారిని గుర్తించి ప్రాధాన్యత ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ, స్థానిక సెక్రటరీ సూచనల మేరకు లబ్ధిదారుడిగా ప్రకటించే వీలుంటుందని అధికారులు చెబుతున్న మాట. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం లోని గడ్డిగూడెం గ్రామంలో చెట్టు నీడనే వారికి తోడుగా... గత కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న తాటి లక్ష్మి అనే కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా నివాస గృహం లేకపోవడంతో ఎండకు, వానకు నానా ఇబ్బందులు పడుతూ తమ జీవన కాలాన్ని వెళ్ళదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో న్యాయం జరుగుతుందని ఆశించిన ఆ కుటుంబానికి తీవ్ర నిరాశ మిగిలింది. ఇకనైనా బాధిత కుటుంబాన్ని గుర్తించి అధికారులు తగు చర్యలు చేపట్టి ఇందిరమ్మ ఇంటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటే తాము రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

## సిల్క్ నగర్ లో ఆపరేషన్ కగార్ వ్యతిరేక సదస్సు పోస్టర్ ల ఆవిష్కరణ

**సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ..**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 23 (తెలంగాణ పత్రిక) కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సాగిస్తున్న నరమేదాన్ని(ఆపరేషన్ కగార్)నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 25 న వరంగల్ అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నదని ఈ సదస్సు లో అన్ని వర్గాల ప్రజలు,మేధావులు, ప్రగతిశీల,ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సిల్క్ నగర్(ఆలేరు)లో గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు మామిడాలబాల మల్లేష్,చేనేత కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)జిల్లా నాయకులు చింతకింది సత్యనారాయణ,చింతకింది సిద్దులు,చింతకింది గణేష్, చింతకింది కృష్ణహరి,బేతి రవి, బేతి చందు,రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రముఖుల సమక్షంలోపద్మశాలిసంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం!

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23: నిజామాబాద్ పట్టణ నగర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు బీఎల్ఎన్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అధ్యక్షులుగా పెంట దత్తాద్రి, ప్రధాన కార్యదర్శిగా చౌటి భూమేశ్వర్ , కోశాధికారిగా మోర సాయిలు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఈ వేడుకలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ శుభకార్యానికి రాజకీయ ప్రముఖులు, పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు హాజరై, నూతన కార్యవర్గానికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ముఖ్య అతిథుల సందడి**

ఈ మహోత్సవానికి పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే రేకుల పల్లి భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ , నుడా చైర్మన్ కేశ వేణు వంటి ప్రముఖులు విచ్చేసి కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాలు అందజేత రాజకీయ ప్రాతినిధ్యంపై ఉద్ఘాటన నూతన కార్యవర్గానికి పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా సమగ్ర అభివృద్ధి సాధించాలంటే రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత కీలకం పద్మశాలి వర్గం రాజకీయంగా బలోపేతం అయితేనే అన్ని హక్కులను సాధించుకోగలరు. మీరు కేవలం మీ సంఘానికే కాదు, రాష్ట్ర రాజకీయాలలో కూడా క్రియాశీలక పాత్ర పోషించాలి. అందుకు కాంగ్రెస్ పార్టీ మీకు రాజకీయంగా అవకాశాలు ఇవ్వడానికి ఎల్లప్పుడూ ముందుంటుంది అని హామీ ఇచ్చారు.

**పద్మశాలిల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండ షబ్బీర్ అలీ**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పద్మశాలి సమాజం రాజకీయంగా బలోపేతం కావాలన్న మీ ఆకాంక్ష మా కాంగ్రెస్ పార్టీకి అభినందనీయం. చేనేత కళాకారులుగా మీ నిబద్ధత, కష్టం ఈ దేశానికి స్ఫూర్తి. మీ సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత కీలకం. అందుకే, టికెట్ల కేటాయింపులోనైనా, కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర కీలక పదవులలోనైనా పద్మశాలి సోదర, సోదరీమణులను ముందు వరుసలో నిలబెటడానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది. మీ గొంతును ప్రభుత్వంలో బలంగా వినిపించి, మీ హక్కులను సాధించేందుకు మేము ఎప్పుడూ అండగా ఉంటాం. పద్మశాలిల అండగా భూపతిరెడ్డి 10 లక్షల నిధులు, అర ఎకరం భూమి హామీ! నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ, పద్మశాలీల పట్ల తనకు ప్రత్యేక గౌరవం ఉందని, వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. బోర్గంలో కళ్యాణ మండపానికి ?10 లక్షలు, జిల్లా సంఘానికి అర ఎకరం స్థలం కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ప్రకటించారు.



**ఉత్సాహంలో పద్మశాలి బంధువులు**

ఈ కార్యక్రమంలో నాయకులు, పద్మశాలి సంఘం ఐక్యతను, అభివృద్ధిని ప్రశంసించారు. నూతన కార్యవర్గం సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుల ఐక్యత, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక స్థిరత్వం పద్మశాలి సంఘం ప్రగతికి ఎంత ముఖ్యమో వివరించారు. పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, నూతన కార్యవర్గానికి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం పద్మశాలి సమాజంలో నూతనోత్సాహాన్ని నింపింది. నూతన కార్యవర్గం తమ బాధ్యతలను స్వీకరించడం ద్వారా సంఘంలో కొత్త శకం ప్రారంభమైందని, భవిష్యత్తులో పద్మశాలి వర్గం అన్ని రంగాలలోనూ పురోగమిస్తుందని ఆశలు వ్యక్తమవుతున్నాయి.ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో, పద్మశాలి సంఘం భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది పడిందని చెప్పవచ్చు.

# నగరంలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు-మహేష్ గౌడ్,షబ్బీర్ అలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23: నిజామాబాద్ జర్నలిస్టులకు నగరంలో నివాస యోగ్యం కలిగిన స్థలాలు నూటికి నూరు శాతం ఇస్తామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తో విపులంగా చర్చించామని వారు చెప్పారు..ఎట్టి పరిస్థితుల్లోనూ నెలలో ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని మహేశు కుమార్,షబ్బీర్ అలీ వెల్లడించారు.. హైదరాబాద్ కు వచ్చి జర్నలిస్ట్ బృందం కలిసిన తర్వాత ఇండ్ల స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు.. ఆదివారంనాడు ఛలో హైదరాబాద్ టీమ్ ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా జర్నలిస్టు నాయకులు నిజామాబాద్ లో మహేష్ గౌడ్,షబ్బీర్ అలీ ని గౌరవ పూర్వకంగా



ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు పాకాల నర్సింలు,ప్రమోద్ గౌడ్ ,జమాల్పూర్ గణేష్,బైస సంగీత,అనిత,మండే మోహన్ పంచారెడ్డి శ్రీకాంత్, రాజేష్,సుభాష్ ,రజనీకాంత్, విఘ్నేష్, బాల కుమార్,దివాకర్, ఆనంద్ పాల్, ధనుంజయ్, శాస్త్రి,క్రైం మధు, శివ కుమార్, ఆడెపు శ్రీనివాస్, సందీప్, ఆంజనేయులు, రాజ్, మహమ్మద్ గౌస్, శ్రీనివాస్, నర్సయ్య, రవిబాబు,కట్ట సతీష్,యాసిన్,ఉస్మాన్, రవుఫ్,ఫరూక్, సాజిద్,సదానంద్,నూక రవి,అజ్మత్,జైపాల్, శ్రీనివాస్, శ్రీధర్,సురేందర్ గౌడ్ తో పాటు వీడియో,ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ లో భాగం పంచుకున్న ప్రతీ ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయం...

**-పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు..**

**స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23: ట్యాఫింగ్ లో బాగం పంచుకున్న ప్రతి ఒక్కరు జైలుకు వెళ్లడం ఖాయమని పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పిసీసీ చీఫ్ స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మంత్రి వర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యనించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో కోట్లు నీళ్ళల్లో పోశారు. దాంతో పాటు నాసిరకం పనులు చేశారు అని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనల విషయంలో కీలకమైన



బనక చర్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదు అన్నారు. నాయకులు,పారిశ్రామిక వేత్తలు,జడ్జీలు,సినీ తారలు,బడా నాయకుల ఫోన్ లు 650 ట్యాప్ చేసిన నీచమైన చరిత్ర బీ ఆర్ ఎస్ పార్టీది అన్నారు.ప్రభుత్వాన్ని సిట్ ను ట్యాప్ అయిన 650 మంది వాళ్ళ పేర్లు బహిర్గతం చేయాలి అని కోరారు. ట్యాప్ అయిన వాళ్ళు అంతా స్వచ్ఛందంగా విచారణకు హాజరు కావాలి అని అన్నారు. కేసీఆర్,కేటీఆర్ ప్రమేయం తోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు భావిస్తున్నాం అన్నారు. దేశ చరిత్ర లోనే అతి పెద్ద నేరం ఫోన్ ట్యాపింగ్ అని అందులో భాగం పంచుకున్న ప్రతీ ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని పిసీసీ చీఫ్ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు.సిట్ విచారణ పై నమ్మకం లేదన్న బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి..

**ప్రభుత్వ సలహదారు మహ్మద్ షబ్బిర్ ఆలీ**

పోన్ ట్యాఫింగ్ వ్యవహరంలో సిట్ విచారణ పై నమ్మకం లేదన్న బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వ సలహదారు మాజీ మంత్రి షబ్బిర్ ఆలీ డిమాండ్ చేశారు.సిట్ విచారణ పై నమ్మకం లేదన్న బండి సంజయ్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం అన్నారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఇలాంటి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం అని పేర్కొన్నారు.సిట్ పై అభ్యంతరాలు ఉంటే ముందుగా సహకరించాలి అని కోరారు.

# ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23: జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో అసైన్మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్దిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్దిదారులే నివాసం ఉంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్దిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నాయి, ఎంత మందికి ఇప్పటివరకు ఇళ్ళ మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది



లబ్దిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పొరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుండి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు, నార్త్ తహసిల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## దివంగత వీవీ గిరి, సంజయ్ గాంధీలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**కరీంనగర్ టౌన్, జూన్23 (తెలంగాణ పత్రిక)**



భారత మాజీ రాష్ట్రపతి వరాహగిరి వెంకటగిరి గిరి, దివంగత జాతీయ కాంగ్రెస్ నేత దివంగత నేత సంజయ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి తదితరులు దివంగత నేతలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణమాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి వీవీగిరి దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా సమర్థవంతంగా పని చేశారన్నారు. బ్యాంకుల జాతీయాకరణలో వీవీగిరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వివిధ హోదాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే విధానాలు, చర్యలను నిరసిస్తూ పదవులకు రాజీనామా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మరో జాతీయ నేత దివంగత సంజయ్ గాంధీ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అని పేర్కొన్నారు.

## సిఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 23**



జగిత్యాల పట్టణ,అర్బన్ మండలానికి చెందిన 126 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 45 లక్షల 27 వేలు,98 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 98 లక్షల 11వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ లు,సర్పంచ్ లు ఎంపీటీసీ లు, నాయకులు,కార్యకర్తలు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 32,8 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 23**



జగిత్యాల పట్టణ 32 వార్డులో 13 లక్షల నిధులతో డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. జగిత్యాల పట్టణ 8 వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులు 5 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మున్సిపల్ అధికారులు,పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలనే వ్యాపారంగా మార్చేశారు

**చోద్యం చూస్తున్న అధికారులు**

**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్23**



తల్లాడ మండలం ఎన్టీఆర్ నగర్ కాలనీ సమీపంలో కొందరు చేపల చెరువు యజమానులు కోళ్ల వ్యర్థాలను చేపల మేతగా ఉపయోగిస్తున్నారు. ఎక్కువ లాభాలు సాధించాలన్న ఉద్దేశంతో చేపల చెరువు యజమానులు ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడుతున్నారు. కుళ్ళిన కోడిగుడ్లు, కోడి పేగులు, ఈకలు కుళ్ళిన మాంసం, చేపలకు ఆహారంగా వేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్న అధికారులు మామూలు మత్తులో ఈ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా మామూలు మేతతో చేపలు అరకేజీ నుంచి కేజీ పెరగగా, ఈ వ్యర్థాలు వల్ల మరింత బరువు పెరుగుతున్నాయి. ఇలా పెరిగిన చేపలు తినడం వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. ఈ చెరువుల పక్కన ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చికెన్ వ్యర్థాలు తినడానికి వచ్చిన కుక్కలు మరియు ఇతర జంతువులు రైతుల యొక్క పత్తి పంటలు తొక్కి నాశనం చేయడం జరుగుతుంది . కోళ్ల వ్యర్థాలు చేపలకు వేయడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం 2016లో జీవో 56 జారీ చేసింది అమలు మండల స్థాయిలో మత్స్య అభివృద్ధి శాఖ అధికారి. తాసిల్దార్. ఎస్సై. టాస్క్ ఫోర్స్ కమిటీని చర్య తీసుకోవాలని స్థానికులు కోరారు.

## భూక్యా వీరభద్రం ను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**తెలంగాణ పత్రిక: జూన్ 23 ఖమ్మం స్టాపర్ /వైరా:**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వైరాలో తన నివాసంలో పరామర్శించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటన అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకుడు కొంగర సుధాకర్ ఉన్నారు,

# పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

**పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ వెల్లడిలి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23:**

పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., అన్నారు. నిజామాబాదు పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నగరంలోని పోలీస్ మైదానంలో అన్ని విభాగాలైన నిజామాబాద్ సబ్ డివిజన్, ఆర్మూర్ సబ్ డివిజన్, బోధన్ సబ్ డివిజన్, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం , అలైడ్ బ్రాంచులు, హోమ్ గార్డ్స్ విభాగం మొదలగు విభాగాల మధ్య పోలీస్ క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ప్రజా రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ ఎంతో ఒత్తిడికి గురవుతు , క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. పోలీసు సిబ్బంది నిత్యం ఒత్తిడిలో ఉంటూ విధులు నిర్వహిస్తూ ఉంటారని, వారికి క్రీడలు



ఎంతో మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని, స్పోర్ట్స్ లో పాల్గొని రిఫ్రెష్ అయిన పోలీసులు తిరిగి మరింత ఉత్సాహంతో విధుల్లో బాధ్యతలు నిర్వహించాలని అన్నారు. సమయం దొరికినప్పుడు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పోలీసులు ఉద్యోగ వృత్తిలో ఎంతో బిజీగా గడుపుతామని, క్రీడలు జీవితంలో మానసిక ఒత్తిడిలను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో చాలా బాగా రాణిస్తున్నారని, క్రీడాకారులు అందరిలో స్కిల్స్ టాలెంట్ బాగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ముందు ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలి ఆకాంక్షించారు. ఈ క్రికెట్ మ్యాచ్ రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు అయినటువంటి పోలీస్ సిబ్బంది చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి క్రికెట్ మ్యాచ్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజా ఓమాబాదు అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) శ్రీ బస్వా రెడ్డి , అదనపు పోలీస్ కమీషనర్ శ్రీ రామ్ చందర్ రావ్, నిజామాబాదు ఏసీపీ శ్రీ రాజా వెంకట్ రెడ్డి , బోధన్ ఏసీపీ శ్రీ పి.శ్రీనివాస్ , ఆర్మూర్ ఏసీపీ శ్రీ జె. వెంకటేశ్వర్ రెడ్డి , సీఐ లు, ఆర్ ఐలు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలి.

**ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 23 (తెలంగాణ పత్రిక)**

సోమవారం రోజున సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ సమావేశము సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి స్కూల్ ఉండడం వలన విద్యార్థులు అందరికీ విద్యా వ్యవస్థకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించడం వలన విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు. ఆలేరు పేరుకు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఇది కేవలం నామమాత్రంగా మిగిలిపోయిందని ఈ ప్రాంతానికి ప్రాతినిధ్య వహించిన ప్రజాప్రతినిధులు అందరూ ఆలేరు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంతంకి రావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సౌకర్యాలను ఇతర మండలాలకు తరలించుకుపోవడం వలన ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అనేక వసతులు ఉన్నప్పటికీ గత ఎమ్మెల్యే మెడికల్ కాలేజ్ ను గుట్ట ప్రాంతానికి తరలించుకుపోవడం ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేయడం కాకుండా మెడికల్ కాలేజ్ యొక్క సేవలను కూడా విస్తృతం చేసేపరిస్థితి లేకుండా పోయిందని జాతీయ రహదారికి రైల్వే లైన్ కు దగ్గరగా ఉండవలసినటువంటి ఉన్నతమైనటువంటి విద్యాసంస్థలు నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం తమకు అనుకూలమైన స్థలాల్లో తమకు భూములు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసుకొని తగాదాలు పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వెంటనే కల్పించుకొని ఆలేరు ప్రాంతానికి మంజూరు అయినటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని ఆలేరు పట్టణము లేక పరిసర ప్రాంతంలో నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్ బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ రాజేష్ మాదాని నవీన్ ఘనగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం

**కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 23**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అలాగే నాయకులు మాట్లాడతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా...భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి ! అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పని చేసిన కర్మశీలి ! "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా" అని నినదించిన ధైర్యశాలి ! పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు వారి బలిదాన్ దివాస్ సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర శ్రద్ధాంజలి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్, బండ అంజయ్య,కథలాపూర్ మహేష్,కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్,వొడాటి సునీల్,కోడిపెల్లి అనీల్,రాజేష్, శివ,సాయిరెడ్డి,లింగమూర్తి, రాజేష్, వినోద్, రాజశేఖర్,రాజు,సంతారాం పాల్గొన్నారు.

## మంత్రుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 23**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ,విద్యా శాఖ, హౌసింగ్,పంచాయతీ రాజ్ శాఖ పని తీరు పై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఇట్టి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి.జూలై నాటికి అవసరమైన ఎరువులు,విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి రాబోయే మూడున్నర సంవత్సరాలలో శాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మం జూరు. ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి. శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షాభావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు,ఎరువుల లభ్యత,రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు,ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట,మధ్యాహ్న భోజనం, తదితర అంశాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు,రెవెన్యూ డివిజన్ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధరణి కోల్డ్ స్టోరేజ్ వద్దే మిర్చి కొనుగోలు జరపాలి.

**తెలంగాణ పత్రిక: జూన్ 23 (తల్లాడ)**

తల్లాడ మండలంలో నరసింహారావుపేట దగ్గర ధరణి కోల్డ్ స్టోర్ మరియు సాయి బాలాజీ స్టోర్ వద్ద రోడ్డుపై రైతులు ధర్నా.బి. కే .ఎస్. (భారత కిసాన్ సంఘం) ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు రైతులు గతంలో పండించిన మిర్చిని కోల్డ్ స్టోర్ వద్దనే అమ్మకాలు సౌకర్యవంతంగా ఉన్నదని రైతులు తెలిపారు కానీ కొందరు అధికారులు రైతుల పంటను వైరాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యాడ్ నందు మాత్రమే కొనుగోలు విక్రయించాలని , కోల్డ్ స్టోర్లకు నోటీసులు వైరా సెక్రటరీ పంపించారు దీనికి వ్యతిరేకంగా రైతులంతా రోడ్డుపై ధర్నా నిర్వహించారు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ట్రాఫిక్ అంతరాయం కలిగింది దీనితో స్థానిక పోలీస్ సిబ్బంది నచ్చ చెప్పి అక్కడి నుంచి ధర్నా విరమింప చేపిచారు .గత



పది రోజులుగా తల్లాడ మండలం లో కొనుగోలు ఆగిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రైతులకు అనుకూలంగానే స్టోర్లో వద్ద విక్రయాలు కొనుగోలు జరిగాయని రైతులు తెలిపారు ఇప్పుడు రైతుల పంట వైరాకు చేరాలంటే సుమారు ఒక బస్తాకు 200 రూపాయలు ఖర్చు వెచ్చించాల్సి వస్తుంది. అసలే మార్కెట్లో మిర్చి రేటు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో రైతులను ఇబ్బంది పెడుతున్న వైరా మార్కెట్ యార్డ్ ప్రముఖులు. ఈ విషయం గత పది రోజుల నుంచి స్టోర్స్ డి. ఎం .ఓ కి చెప్పగా స్పందించలేదు రైతుల పంట తల్లాడ స్టోర్స్ వారు కొనుగోలు ఆపేశారు అందుకు రైతులు బి. కే. ఎస్. నాయకులు నాయకులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు ఇందులో బి కే ఎస్ స్టేట్ సెక్రటరీ మందానపు రామారావు. పగడ శ్రీనివాసరావు డిస్టిక్ ప్రెసిడెంట్. కొత్త ఖాదర్ బాబా ఏన్కూర్ బి కే ఎస్ ప్రెసిడెంట్. బంధం సత్యనారాయణ కొనిజర్ల మండలం ప్రెసిడెంట్ . వైరా మార్కెటింగ్ సెక్రటరీపాల్గొన్నారు రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు ఇందులో సుమారు నాలుగు కిలోమీటర్ల వ్యవధి రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయింది.

## పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం

**తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన మంత్రి**

**ప్రజలకు తక్కువ ధరకే మెరుగైన వైద్యం-వనమూలికా వైద్యం**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 23:**



వనమూలికా వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు తక్కువ ధరకే వైద్యం చేయాలని లక్ష్యంగా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం జూలై 4, 5, 6 తేదీలలో యాదగిరిగుట్టలో జరుపుటకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని సోమవారం నాడు సంఘం తరఫున హైదరాబాద్ లో తన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. వనమూలిక వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు మంచి వైద్యం అందించడంతోపాటు జీవన విధానంను నేర్పించాలని భవిష్యత్తులో ప్రమాదకర అనారోగ్యాలు రాకుండా అరికట్టే బాధ్యత వనమూలికా వైద్యులకు ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పండిట్ శ్రీనివాస్ గురూజీ, యాత్రి మహర్షి, దుర్గారాణి పాల్గొన్నారు.

# వాంకిడి మండలం లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ళ అవకతవకల విషయం లో జిల్లా పాలనాధికారి గారికి ఫిర్యాదు



**వాంకిడి (తెలంగాణ పత్రిక):-**
కొమురం భీం జిల్లా పాలనాధికారి గారికి వాంకిడి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పంచాయితీ కార్యదర్శులు చేసిన అవకత వకలపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బి జె వై ఎం అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ మరియు మండల అధ్యక్షులు చీదర్ల నరేష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది...

# అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**దళిత సంఘాల డిమాండ్**



**వాంకిడి (తెలంగాణ పత్రిక):-**
వికారాబాద్ జిల్లా కుల కంచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో అదే విధంగా ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం గ్రామంలో ఆదివారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ సంఘం,సిద్దార్థ యువజన సంఘాలు తీవ్రంగా ఖండించారు.సోమవారం మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ద విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.దుండగులను పట్టుకొని వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ,ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం వల్ల దళితుల మనోభావాలను దెబ్బ తీయడానికి అగ్రవర్ణాల వాళ్ళు ప్రయత్నిస్తున్నారని,వారి ఆగడాలను సాగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జనాలు ఆదర్శంగా తీసుకోవాల్సిన భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహం పై కొంతమంది తెలియక దాడులకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ముందే గుర్తించి పోలీస్ శాఖ వారు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, మాజీ మార్కెట్ కమటి డైరెక్టర్ రోషన్ ఉప్రే,నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకా.... లేదా పేద ప్రజలకా...

**బిజెపి యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్**



**తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**
పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేయడంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు కుమ్మక్కయ్యారని, ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకా... లేదా పేద ప్రజల కోసమా... అని బిజెపి యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఇనగతి సుజిత్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్కు వినిత్పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాంకిడి మండలంలోని ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో ఇంద్రమ్మ ఇల్లును కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, భూములు ఉన్న భూస్వాములకు మంజూరు చేశారని, పేదవారికి అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారూ. గ్రామ కార్యదర్శి ఎంపీడీవోను అర్హత గల నిరుపేదలకు ఇల్లు ఎందుకు ఇవ్వడంలేదని అడిగితే కాంగ్రెస్ నాయకులు ఎవరికి చెప్తే వారికే మంజూరు చేస్తామని అనడం విడ్డూరంగా ఉందని దీంతో పేదవారికి అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై విచారణ జరిపించి పేదవారికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ల నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ దేనివేని గొల్ల ఉన్నారు

# సంక్షేమ భూగర్భ శాఖ మంత్రికి మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేత.

**మాల సంఘం నాయకుల ఆధ్వర్యంలో....**



**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 23.**
బాన్సువాడ డివిజన్ మాల సంఘం నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి హైదరాబాదులో ఆయన స్వగృహంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకుడు అయ్యాల సంతోష్ బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు మిర్జాపూర్ చిన్న సాయన్న కోటగిరి మాల సంఘం మండల అధ్యక్షులు దండు భూమేష్ పొతంగల్ మండల అధ్యక్షుడు జ్యోతి పాల్ బ్యాగరి రాములు పుప్పల సైదయ్య గంగాధర్ బొగడ మీది సాయిలు సురేష్ పాండు వివిధ గ్రామాల మాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ఏటూరునాగారం(ములుగు) జూన్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా సి హెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులురాగాఅత్యధికంగా భూ సమస్యలు 23, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 01, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని పరిశీలించిన అనంతరం సమావేశ మందిరంలోనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 23**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు మొదటగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మొక్కను నాటి శ్యామ ప్రసాద్ ముఖర్జీ నీ నిస్మరించుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడే రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర,జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్మృతి దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు శ్యామా ప్రసాద్ ముఖర్జీ (జూలై 6, 1901 – జూన్ 23, 1953) ఒక భారతీయ న్యాయవాది, విద్యావేత్త, రాజకీయవేత్త,సామాజిక కార్యకర్త జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారతదేశపు మొదటి పరిశ్రమ, సరఫరా మంత్రిగా (ప్రస్తుతం వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిగా పిలుస్తారు ) పనిచేశారు. లియాఖత్-నెహ్రూ ఒప్పందాన్ని నిరసిస్తూ , నెహ్రూతో విభేదించిన తరువాత, ముఖర్జీ నెహ్రూ మంత్రివర్గం నుండి రాజీనామా చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సహాయంతో , ఆయన 1951లో భారతీయ జనతా పార్టీకి పూర్వీకుడైన భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు.జమ్మూ కాశ్మీర్ కోసం ఒకే దేశం ఒకే నినాదం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని వారు ప్రాణత్యాగం చేశారు.ఆర్టికల్ 370 రద్దు కోసం వారి పదవిని కూడ త్యాగం చేసి ప్రాణ త్యాగానికి కూడ వెనుకాడకుండా పోరాడిన గొప్ప జాతీయ వాది నేడు వారి ఆశయాలకు అనగుణంగా నరేంద్ర మోదీ ఒకే దేశం ఒకే జెండాను కాశ్మీర్ ఈదేశం లో అంతర్భాగమే అని సాధించి చూపెట్టారంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పత్తి స్వామి, గుర్రపు నాగరాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, నర్సింలు, దేవేందర్ యాదవ్, స్వామి, శ్రీనివాస చారి, నరేష్, సతీష్, శంకర్, నవీన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దుద్దిల్ల శ్రీను బాబు ను కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు

**టీ పీ సీ సీ జనరల్ సెక్రటరీ గా నియామకం కావడం పట్ల హర్షం.**

**శాలువ లు కప్పి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.**



**హుజురాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన దుద్దిల్ల శీను బాబు ని హుజురాబాద్ ప్రాంతానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ పంజాల అరవింద్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధత మరియు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి శ్రీను బాబుకి ఈ పదవి దక్కడం ఆనందంగా ఉందని అన్నారు శీను బాబు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని సమర్థవంతమైన నాయకుడికి మంచి పదవిని ఇచ్చి సత్కరించిన కాంగ్రెస్ పార్టీకి మరియు పార్టీ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ , ఎన్ ఎస్ యు ఐ కమలాపూర్ మండల అధ్యక్షుడు బొంకూరి కుమార్ సాయి , సాయి వివేక్ ,త్రిషాంత్ సాయి తేజ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ-అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి :నిజామాబాద్ జిల్లాకలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23:**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 217 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో సంగీతంలో అవార్డు అందుకున్న సమక్ష నందన్




**తెలంగాణ పత్రిక ( కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**
హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నృత్య మాల నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన సంగీత కచేరిలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వాసుదేవన సమక్ష నందన్ కు అవార్డు దక్కింది. " తందనాన హే భలే తందనాన......" బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే "....అనే పాట మీద తన ప్రావీణ్యతను, ప్రతిభను చూపెట్టి అందరి మెప్పు పొందాడు వాసుదేవన సమక్ష నందన్. బాసర సరస్వతి అమ్మవారికి సంగీత, నృత్య నీరాజనం 2025 అనే టైటిల్ను అవార్డును సమక్షనందన్ కు ముఖ్య అతిథులు పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య యాదవ్, న్యూరాలజిస్ట్ యాక్టర్ దైవజ్ఞ శర్మ , రైటర్ ,సింగర్ అనంత రామకృష్ణ శర్మ , ప్రముఖ సింగర్ వేమూరి మంజుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కే గర్వకారణం. హైదరాబాదులోని బాచుపల్లి లో సంగీత గురువు మహితారాం ఆధ్వర్యంలో ఈ శిక్షణను సమక్ష నందన్ తీసుకుంటున్నారు. సంగీతంలోనే కాకుండా చెస్ ,స్విమ్మింగ్, డాన్సింగ్ తదితర కళ్ళలో తర్ఫీదు తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ఒకటవ తరగతి చదువుతున్నాడు. వాసుదేవన భద్రయ్య సూచిత వాణిలకు మొదటి సంతానం. కొముంరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అప్ప పెల్లి వీరి సొంత గ్రామం. నృత్యమాల నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ ఆర్గ నైజర్ వీరేష్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగీతంలో అవార్డు అందుకున్న సమక్ష నందన్ ను జిల్లాలోని అధికారులు, నాయకులు అభినందించారు.

# పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూన్ 23**
బైరాం నగరం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి 13 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,డైరెక్టర్లుగా దొంతిరి శంకర్ రెడ్డి, కోరిపల్లి మంజులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గొట్టం దయాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య,బాల్ నరసయ్య, కలమ్మ, మహేందర్,వెంకటేష్, కిరణ్, పాల సంఘం కార్యదర్శి సామల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పల్లెల్లో జోరుగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 23**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలంలోని పల్లెల్లో జోరుగా ఇందిరమ్మ ఇం డ్ల నిర్మాణం కొనసాగుతుంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అంతే స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం అధికారులు పనిచేస్తున్నారు పనిచేస్తున్న తీరుపై కాంగ్రెస్ జిల్లా,మండల గ్రామశాఖ నాయకులు,గ్రామ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇండ్ల నిర్మాణానికి ముందుకు వస్తున్న లబ్దిదారులు తన సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటున్నాము అంటూ పల్లెల్లో పట్టణాలలో పండుగ వాతావరణం కనిపిస్తుంది ఇండ్ల నిర్మాణం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎంతో బాగున్నది అంటూ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలి

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 23**



జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ

రాజీవ్ యువ వికాస్ పథకంను అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చెయ్యాలి రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత 16లక్షల25వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి వాయిదా వేయడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్ ని పెంచి అర్హులైన వారందరికీ పథకాన్ని వర్తింపచేయాలనీ కోరుతున్నాము.

డిమాండ్స్ :-

1.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులందరికి నిధులు మంజూరు చేయాలి 2.ఈ పథకానికి బడ్జెట్ లో నిధులు పెంచాలి

3.రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్ ప్రశాంత్ సాయి లబ్ధిదారులు పాల్గొన్నారు

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి పట్టణ సీఐ రమేష్

**సంగారెడ్డి జూన్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి మాణిక్యం........**






విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ రమేష్ తెలిపారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా సంగారెడ్డి లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. జరుగుతున్న పోరాటంలో క్రియాశీలా భాగస్వామిని అవుతానని డ్రగ్సుజీవనశైలిని అనుసరిస్తూ తీసుకోనని మరియు నా తోపాటు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నాము. సిఐ రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు మత్తు పదార్థాలు తీసుకుంటే జీవితం నాశనం అవుతుందని ఇలాంటి తప్పుడు ఆలోచనలు తోటి విద్యార్థులకు కూడా మత్తు పదార్థాలు తీసుకొని ఇవ్వకుండా కృషి చేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అలాగే ఉపాధ్యాయులు కూడా ఈ యొక్క మత్తు పదార్థాల గురించి పిల్లలకు చెప్పాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి చదువుకోవడం నేర్చుకోవాలని విద్యాబుద్ధులు ఆటలు మంచి పరిజ్ఞానం పెంచుకోవాలని ఆయన సూచించారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే

**చర్ల జూన్ 23(తెలంగాణ పత్రిక)**



చర్ల మండలం కలివేరు గ్రామంలో 100 జీఎల్ఎస్ఆర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని వారి చేతుల మీదగా కొబ్బరికాయ కొట్టి, పలుగుపట్టి మట్టిని తవ్వి పనులను ప్రారంభించారు. శంకుస్థాపన చేశారు. కలివేరు గ్రామానికి వాటర్ ట్యాంక్ మంజూరు చేసినందుకు స్థానిక ప్రజలు, మండల నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్**

**ముల్కల్ల , తెలంగాణ పత్రిక,(మంచిర్యాల జిల్లా స్టాఫర్) జూన్ 23:**






రామగుండము సిపి ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లా షి టీమ్ సోమవారం జిల్లా ముల్కల్ల లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల (బాలుర)నందు విద్యార్థులకు డ్రగ్స్, షి టీమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా షి టీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, T-SAFE అప్లికేషన్ తది తర అంశాల గురించి, POSH Act, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ ఐ హైమ, కానిస్టేబుల్స్ శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్,వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.**

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జూన్ 23**







ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఐ సి సి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలి

**-దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్.**

**దోర్నకల్ జూన్ 23(తెలంగాణ పత్రిక)**





రాష్ట్రంలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో దళిత జర్నలిస్టులకు శిక్షణ శిబిరాలు పెట్టి సర్టిఫికెట్లు ఇచ్చి ఆర్థిక సహకారం అందించకుండా చేతుల్లో చేసిందని, దళిత బంధు విషయంలో దళిత జర్నలిస్టులను మభ్యపెట్టి మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేగాక సోషల్ మీడియా అభివృద్ధి చెందిన తర్వాత విలేకరులపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని. తర్వాత కలిగిన వర్కింగ్ జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని కోరారు.

**దళిత జర్నలిస్టు ఐక్యవేదిక మరిపెడ మండల కమిటీ ఎన్నిక...**

-అధ్యక్షులుగా: మెరుగు సంజీవ

-ప్రధాన కార్యదర్శిగా: చింత వెంకన్న

-కోశాధికారిగా: తప్పెట్ల సురేష్

దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మరిపెడ మండల నూతన కమిటీ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్, కో కన్వీనర్ జిన్నా లచ్చయ్య, అంబాల కుమారుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంకాయలపాటి తిరుమలరావు, నూతన అధ్యక్షులుగా మెరుగు సంజీవ, ప్రధాన కార్యదర్శిగా చింత వెంకన్న, కోశాధికారిగా తప్పెట్ల సురేష్, ఉపాధ్యక్షులుగా బి సోమన్న, సహాయ కార్యదర్శిగా గంగుల వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా పోస్ట్ వెంకన్న తదితరులు ఉన్నారు.దళిత జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేయాలన్నారు. త్వరలో జరగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో(2025-26) విద్యా సంవత్సరానికి ప్రవేశాలు.

**ప్రిన్సిపల్ డాక్టర్ రేణుక.**



**ఏటూరునాగారం(ములుగు)జూన్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ఏటూరునాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికిషన్ విడుదల అయిందని, ఇంటర్మీడియట్ లేదా తస్సమాన అర్హతలు (ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా) గల వారు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేయడానికి అర్హులని తెలిపారు.ఏటూరునాగారం పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిగ్రీలో బి ఏ, బీకాం, బిఎస్సి, మొదలైన కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నాయని విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు 13 లోగా ఆన్లైన్లో అప్లై చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9491317887,850017827, 7093084347 సంప్రదించాలని తెలిపారు.

## ముస్తాబాద్ లో డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు

**ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 23 (తెలంగాణ పత్రిక)**





ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ వేడుకలను నిర్వహించారు.వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి, అనంతరం శివాలయం వద్ద మొక్కను నాటి శ్యామ ప్రకాష్ ముఖర్జీ ని స్మరించుకుంటు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జమ్మూ కాశ్మీర్ కోసం ఒకే దేశం ఒకే నినాదం ఉండాలి ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని వారు ప్రాణత్యాగం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,మెరుగు అంజగౌడ్, శ్రీనివాసా రావు, కరెడ్ల రమేష్ రెడ్డి, గోపీ, దీటి సత్తయ్య , మేంగని మహేందర్, మీసా శంకర్,కోల కృష్ణా, ఓరగంటి సత్యం, మహేష్, వరి వెంకటేష్, కాసోడి రమేష్, గణేష్, పున్నం అనిల్, బుర్ర శ్రీను,మద్దికుంట రమేష్, ఆకాష్,మీసా శ్రీనివాస్, కామిటికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్...




**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జూన్ 23.**
టీబీ (క్షయవ్యాధి) నివారణకు ప్రధాన మార్గం సరైన చికిత్స నివారణ చర్యలు మరియు టీకాలతో సహా అనేక మార్గాలు ఉన్నా యని మండల వైద్యధికారి సురేష్ కుమార్ అన్నారు. చందుర్తి మండ లంలోని మర్రిగడ్డ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యా ధికారి సురేష్ మాట్లాడుతూ, జిల్లా వైద్యుల ఆదేశాల మేరకు టీబీ వ్యాధిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం చేస్తున్నామన్నారు.ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధిగ్రస్తులు సరైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో సిహెచ్ఓ శశికళ, హెచ్ ఇ ఓ ఆంజనేయులు, సూపర్వైజర్ విజయరాణి,గంగాధర్, కార్యదర్శి కవిత, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ ఏఎన్ఎమ్స్ రేణుక పుష్ప, ఆశ కార్యకర్తలు మం జుల,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వానమ్మ రావమ్మ,జాడ లేని తొలకరి చినుకులు



**సంగారెడ్డి జూన్ 23 (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి.**
వరునుడి కరణ కోసం రైతన్నల ఎదురుచూపు. మీలో కురిసిన వానలకి మురిసిన రైతులు. ముందస్తుగానే పత్తి విత్తనాలు సాగు చేసుకున్నా అన్నదాతలు. మండుతున్న ఎండలకు పలుచోట్ల వాడు మొఖం పడుతున్న పత్తి మొలకలు. వర్షాలు పడుకుంటే ఎండిపోయి దశలో పత్తి మొలకలు. ముందస్తు వర్షాలు జిల్లాలో మురిపించిన... తొలకరి వర్షాల జాడ లేకపోవడంతో అన్నదాతలు ఆశగా వరుణుడి కోసం ఎదురుచూస్తున్నారు. మునుపెన్నాడు లేని విధంగా ఈ ఏడు మే చివరి మాసంలో ఓ మోస్తరు సాయి నుంచి భారీ వర్షాలు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీంతో అన్నదాతలు ఉత్సవంగా పంటలు సాగు పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా వానకాలం సీజన్లు పత్తి. సోయా. కంది. జొన్న. మొక్కజొన్న పంటల సాగును వర్షాధారంగానే సాగు చేస్తారు. అలాగే పెసరి మినుము కూడా అందులో కలిసి ఉంటుంది. ఈ వానకాలం సీజన్లో జిల్లాలోని వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తున్నట్లు అధికారులు అంచనా వేశారు. మే 25 నుంచి మీ చివరి వరకు భారీ వర్షాలు కురుస్తాయని తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో అన్నదాతలు ఆందోళన గురి అవుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో 30 డిగ్రీల వరకు ఒకటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీనితో అక్కడక్కడ మొలకెత్తిన పత్తి మొలకలు వాడు మొఖం పడుతున్నాయి. జిల్లాలోని జూన్ మొదటి వారంలో సాధారణ వర్షపాతం కాగా ఇప్పటివరకు వర్షపాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు దాదాపుగా అన్ని మండలాలలో వర్షపాతం 2.8 నమోదైనట్టుగా తెలిపారు. వర్షాలు సరైన సమయంలో వర్షాలు కురవకుంటే వేసిన పత్తి విత్తనాలు రెండు ముఖం పట్టి పరిస్థితి ఉంది. ఇలాంటి అప్పుడు అన్నదాత ఏమి చేయాలో తోచక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించి పత్తి విత్తనాలు పెట్టి పెట్టుబడి పెట్టి దున్ని దిక్కులు మందులకు పెట్టుబడి బాగానే అయింది కాబట్టి ముఖం చాటేసిన వానల వల్ల నష్టపోయి పరిస్థితి ఉందా రైతు ముందడుగు వేసే పరిస్థితి ఉందా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.

# సైన్స్ ప్రాజెక్టుల నామినేషన్ కోసం ఇంటరాక్షన్ ప్రోగ్రాం



**ధర్మసాగర్ జూన్ 23 (తెలంగాణ పత్రిక):**
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఎస్ సి ఇ ఆర్ టి వారిచే ఇన్స్పైర్ స్కీములో భాగంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విద్యార్థుల సైన్స్ ప్రాజెక్ట్ ల నామినేషన్స్ కోసం లైవ్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైన్స్ ఉపాధ్యాయులు కవిత సురేష్ లు సమన్వయకర్త గా వ్యవహరించారు. డాక్టర్ చాంద్ మైక్రో బయాలజీ ఆచార్యులు సుస్థిర పర్యావరణం రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆటోమేషన్ బయోటెక్నాలజీ వ్యవసాయం గ్రామీణాభివృద్ధి ప్రజారోగ్యం లాంటి రంగాలలో వినూత్నంగా ప్రజల ఉపయోగార్థం ఎలాంటి సైన్స్ ప్రాజెక్టు చేయవచ్చు అనే అంశాల నిజ ఉదాహరణలతో వివరించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ ఇన్స్పైర్ అవార్డుల కోసం పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టు తయారు చేయడం వల్ల వారిలో శాస్త్రీయ అభిరుచి శాస్త్రీయ దృక్పథం పెంపొంది ప్రశ్నించే తత్వం సృజనాత్మకత రీసెర్చ్ మెథడాలజీ జట్టులో పనిచేసే భావన పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మజ రాజమ్మ కిరణ్మయి రామకృష్ణ సుధీర్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ వెంచర్

- అమాయకులను నమ్మించి మోసగిస్తున్న రియాల్టర్లు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- చూసిన చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న స్థానికులు







**పాలకుర్తి,తొర్రూరు(తెలంగాణ పత్రిక):**
స్థానిక మండలం గోపాలగిరి గ్రామ శివారులో బాల మైసమ్మ దేవాలయం వెనుక భాగంలో, సర్వే నెంబర్ 44/B/1/1/1/1/2, లో సుమారు రెండు ఎకరాల పైచిలుకు, వ్యవసాయ భూమిలో ఎలాంటి ప్రభుత్వ పరమైన అనుమతులు లేకుండా అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి కొందరు రియాల్టర్లు, అమాయక ప్రజలను మోసగుతున్నారు.గుంటల చొప్పున అమ్మకాలు జరుపుతూ లక్షల్లో కూడబెట్టుకుంటున్నారు. వెంచర్ కు ఉండవలసిన ప్రభుత్వపరమైన అనుమతులు తీసుకోకుండానే వ్యవసాయ భూములను, కమర్షియల్ భూముల లాగా, చేసి అమ్మకాలు చేస్తున్న, అధికారులు మాత్రం మౌనం వీడటం లేదు. దీని మూలంగా సుమారు 20 కి పైగానే ప్లాట్లు అమ్మకాలు చేశారని వినికిడి, దానిలో ప్లాట్లు కొనుగోలు చేసిన, వారు మాత్రం, లబోదిబోమని, నెత్తి నోరు కొట్టుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. కావున అడ్డగోలుగా అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్ పై, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఈ వెంచర్ పై విచారణ చేపట్టి, అక్రమ దందా నిర్వహిస్తున్న, రియాల్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

### అక్రమ వెంచర్ పై, చర్యలు ఏవీ..?

గోపాలగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి మంజులను, అక్రమ వెంచర్ నిర్వహణపై వివరణ కోరగా, ఈ అంశం తన దృష్టికి వచ్చిన వెంటనే అక్రమ వెంచర్ ను పరిశీలించడం జరిగిందని, దానికి సంబంధించిన వ్యక్తిని వివరాలు ఇవ్వమని కోరితే, ఎలాంటి స్పందన తనకు లభించలేదని, భూమికి సంబంధించిన, పత్రాలను కానీ, వెంచర్ కు సంబంధించిన వివరాలు కూడా తనకు ఇవ్వలేదని, ఈ అంశంపై నేను వెంటనే స్పందించి వెంచర్ నిర్వాహకులను గుర్తించి, గ్రామపంచాయతీ నుండి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు, తనకు చేరిన తర్వాత, అక్రమ వెంచర్ అని నిర్ధారణ అయిన వెంటనే అక్రమ వెంచర్ నిర్వాహకులపై జిల్లా అధికారులకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# హిందూ జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం



**వేములవాడ, జూన్,23, తెలంగాణ పత్రిక.**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ లో అభివృద్ధి పేరుతో హిందూ దేవి-దేవత విగ్రహాలను తొలగించడం మరియు భక్తుల మనోభావాలను దెబ్బతిన విధంగా చర్యలు తీసుకోకూడదని, ఆలయంలో కాంట్రాక్టు పనులు హిందువులకే ఇవ్వాలని, అన్యమతస్తుల సంబంధించిన కట్టడలను తొలగించి వేరొక చోట నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో హిందూ జేఏసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మదన్ గుప్తా,గడప కిషోర్ రావు,నామాల శేఖర్, పల్లెల శేఖర్, జితేందర్ రెడ్డి , హిందూ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ పై ఫిర్యాదు...

**అస్తవ్యస్తంగా అంగన్వాడీ కేంద్రాలు**

**బిజేపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**(తెలంగాణ పత్రిక )జూన్23**
కూసుమంచి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ పై ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో రవి కుమార్ కి వినతి పత్రం అందచేయటం జరిగినది.మంత్రి నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ చిన్న పిల్లల, బాలింత మహిళల మరియు గర్భిణీ స్త్రీలు పట్ల శాపం గా మారింది.యే ఏరియాకు అనుగుణంగా ఆ ఏరియాలో ఉంచవలసిన అంగన్వాడీ కేంద్రాలు అన్ని ఒక దగ్గరకు చేర్చి గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా చిన్న పిల్లలకు బాలింతలకు మరియు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు శాపంగా మారిందని తెలియచేయటం జరిగినది.ఏకంగా ఒకే గదిలో రెండు అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి అని , ఇదీ ఐసీడీఎస్ నిర్లక్ష్య ధోరణిని తెలియచేస్తుంది అని చెప్పటం జరిగింది. అదేవిధముగా మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో నూతన అంగన్వాడీ కేంద్రము మంజూరు చేయాలని పేర్కొనటం జరిగింది. నిర్లక్ష్యానికి చిరునామా మంత్రి నియోజకవర్గం యే ఏరియా కు అనుగుణంగా ఆ ఏరియాలో ఉంచవలసిన అంగన్వాడీ కేంద్రాలు అన్ని ఒకే చోట ఉండటం విస్మయం కలిగిస్తోంది. కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలు లో మూడు కేంద్రాలు ఒకే చోట ఉన్నాయి. అంతేగాక గందరగోళంగా రెండు కేంద్రాలు ఒకే గదిలో నిర్వహిస్తున్నారు అంటే అధికారులు భాధ్యత రాహిత్యం, ప్రభుత్వ పరిపాలన ఎంత సమర్ధవంతంగా పనిచేస్తుంది అని తెలియచేస్తుంది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న, ఎటువంటి మార్పు లేదు.ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇదేనా ప్రజా పరిపాలన దూరంగా ఉండటం వల్లన ఎండకు, వానకు ప్రతి రోజూ పిల్లలను పంపించటం ఇష్టం లేక విద్యార్థుల సంఖ్య నామ మాత్రంగా ఉన్నది. గత విద్యా సంవత్సరం లోనే ప్రైమరీ స్కూల్,మరియు అంగన్వాడీ ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది అని చెప్పిన ప్రభుత్వ వైఖరీ లో మార్పు లేకపోవడం విచారకరం. ఐదు తరగతులు, ఆరుగురు ఉపాధ్యాయులకు రెండు గదులు..స్థానిక ప్రైమరీ స్కూల్ లో ఐదు తరగతులు ను రెండే రెండు గదులలో విద్యా భోధన జరుగుతుంది అంటే పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ఏమిటో స్పష్టము అవుతుంది. రాష్ట్ర క్యాబినెట్ లో ముఖ్యమైన శాఖలు నిర్వహిస్తున్న మంత్రి నియోజకవర్గం లో మండల కేంద్రము లో పరిపాలనా ఇంత నిర్లక్ష్యం గా ఉంటే మిగతా చోట్ల పరిస్థితి ఊహించుకోవచ్చు. మంత్రి ను కొంతమంది అధికారులు, అధికార పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తూ సమస్యలను మసి పూసి మారేడు కాయ చేస్తున్నారు. ఇప్పటికి ఐన మంత్రి తక్షణం స్పందించి అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు యే ఏరియా కు అనుగుణంగా ఆ ఏరియాలో ఏర్పాటు చేసి, డబుల్ బెడ్ కాలనీ లో కొత్త అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని అదేవిధంగా ప్రైమరీ స్కూల్ లో అదనపు గదులు నిర్మాణం చేపట్టాలని కోరుచున్నాము. వినతి పత్రం అందచేసిన వారిలో పార్టీ నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, అడేపు మధు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# భక్తుల సౌకర్యార్థం వేములవాడ రాజన్న గుడిలో లైవ్ టీవీలు ఏర్పాటు




**వేములవాడ, జూన్,23, తెలంగాణ పత్రిక.**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి గుడిలోని క్యూలైన్స్, లడ్డూ కౌంటర్,తదితర ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం లైవ్ టీవీలు ఏర్పాటు చేశారు.అనునిత్యం రాజన్న గుడిలో పరిస్థితులను ఈవో రాధా బాయి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. గుడిలో నిత్యం జరిగే పూజా కార్యక్రమాల వివ రాలతో కూడిన సమాచారం భక్తుల రద్దీ ప్రత్యక్ష ప్రసారమవుతుంది. భక్తులందరూ వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన వెబ్సైట్ తో పాటు ఎస్ ఆర్ ఆర్ ఎస్ డి యూట్యూబ్ ఛానల్ సైతం ఫాలో కావాలని కోరు తున్నారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి



**తుర్కపల్లి ,జూన్ 23 (తెలంగాణ పత్రిక)**
జన సంగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం పడాల శ్రీనివాస్ అన్నారు.సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ భారత్ లో అంతర్భాగం అని నినదించిన వ్యక్తి అని, ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దు బిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్ పాషా, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, భానోత్ శత్రు నాయక్,కందుకూరి చెల్మయ్య, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, భానోత్ శంకర్ నాయక్, మేకల పాండు యాదవ్, ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను , కందుకూరి వేణు, కనుగంటి భాను, నాగపురి యాదగిరి పాల్గొన్నారు.

# రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ ఏఈ

**వరుసగా ఏసీబీ రైడ్స్ జరుగుతున్నా భయపడని లంచగొండి అధికారులు..**



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 23)**
అంబర్పేట జీహెచ్ఎంసీ కార్యాలయంలో బిల్లులు ఆమోదం చేసేందుకు రూ.20,000 లంచం డిమాండ్ చేసిన ఇంజనీర్ ఏఈ మనీషా. రూ.15,000 లంచం తీసుకుంటుండగా, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# జాతీయ అవార్డు కోసం గ్రామ పంచాయతీలు పోటీ పడాలి

### - జిల్లా కలెక్టర్ కే.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 23 (తెలంగాణ పత్రిక):నేషనల్ పంచాయతీ అవార్డుల కొరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. నేషనల్ పంచాయతీ అవార్డు కొరకు గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకోవడం పై జిల్లా మరియు మండల స్థాయి అధికారులకు సోమవారం సమీకృతం జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలసి జిల్లా కలెక్టర్ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డులు, ప్రశంసలు సమర్థవంతంగా పని చేయడానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పావర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయితీ, హెల్తీ పంచాయత్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్, వాటర్ సఫిసియంట్ పంచాయత్, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్, సెల్ఫ్ సఫీసియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయత్, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్, పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్ మరియు ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ ఈ 9 థీమ్ లను ప్రామాణికంగా తీసుకున్నారు. జిల్లాలో ప్రతి గ్రామం ఏదో ఒక థీమ్ లో అప్లై చేయాలి. ప్రతి మండల్ అన్ని థీమ్స్ లలో అప్లై చేయాలన్నారు. థీమ్స్ వైస్ డేటా





లిస్టు పెట్టుకొని నింపాలి వీటి ప్రతి హార్డ్ కాపీపై పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో, ఎంపీవో అందరి సహకారం ఉండాలని తెలిపారు. జిల్లా అధికారులు ఆయా డేటాను విషయాలను అందించాలని డేటాను అత్యంత నిబద్ధతతో పారదర్శకంగా ప్రశ్నలకు సమాధానము ఇవ్వాలని సూచించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పెట్టే కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈత, మునగ మొక్కలు ముఖ్యముగా నాటాలని తెలిపారు. కొత్తగా వేసిన సీసీ రోడ్ వేసిన ఇరువైపుల ప్లాంటేషన్ చెయ్యాలి. ఇందిరమ్మ ఇళ్లు లలో పేమెంట్ లో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించాలని లబ్ధిదారులకు నమ్మకం కల్పించి వారు ఇల్లు కట్టుకునేలా ప్రోత్సాహం అందించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు, మండల మరియు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా చూసుకునేలా డ్రై డే యాక్టివిటీస్ వర్షపు నీటి నిలవకుండా చూసుకోవాలని ఎక్కడైనా ఎలాంటి కేస్ వస్తే ఫీవర్ సర్వే నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ మరియు స్ప్రే చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గంలో దేవుళ్ల పేరుతో ఎమ్మెల్యే రాజకీయాలు

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆరోపణ

కామారెడ్డి ,జూన్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డ దేవుళ్ల పేరుతో ఎమ్మెల్యే రాజకీయాలు చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి ఎన్నికలు రాగానే ప్రజలు, ప్రజాక్షేత్రం గుర్తొస్తాయన్నారు. గత ఎన్నికల ముందు గుళ్లు గోపురాలు తిరుగుతూ దేవుడిపేరు అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు శఠగోపం పెట్టారన్నారు. కామారెడ్డిని అభివృద్ధి చేయమని కోరితే హైదరాబాద్ వెళ్లి హైడ్ర మాట్లాడతారని ఎద్దేవా చేశారు భూకబ్జాలు అలాగే ఉన్నాయిఎమ్మెల్యే చేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు



చేయలేదని శ్రీనివాస్? రావు పేర్కొన్నారు. ఇంటి వద్ద న్యాయవాద బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూములను ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికారని, ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు దమ్ముంటే ముందు డిగ్రీ కాలే కాలేజ్ స్థలం లో జరిగిన కబ్జాల గురించి మాట్లాడాలన్నారు. గ్రామ గ్రామాన ఫిర్యాదుల పెట్టెను పెడితే ఎంతమంది ఫిర్యాదు చేశారు.. ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలన్నారు. అభివృద్ధి జరుగుతుంటే సహించలేక ప్రొటోకాల్ జగడం మొదలుపెట్టారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నా రన్నారుఎమ్మెల్యేగా గెలిచి 18 నెలలు గడుస్తున్నాకేంద్ర నిధులు తేలేదని, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి కామారెడ్డిని అభివృద్ధి చేస్తామంటే దానిపై ఫిర్యాదులు చేస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నీళ్లతో రైతు కల్లాలు ఉచిత విద్యాలయాల వైద్యశాలలు ఏర్పాటు చేస్తానని చెప్పిన హామీలను విస్మరించారని ఆరోపించారు

# మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరస్యతా సమాచార కరదీపిక -శిక్షణ మాడ్యూల్ ఆవిష్కరణ





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 23 (తెలంగాణ పత్రిక) జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన మహిళా సంఘాల సభ్యులు మరియు లీడర్ల శక్తివంతీకరణకు తోడ్పడే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ మాడ్యూల్‌ను ఈ రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన శిక్షణ మాడ్యూల్‌లో మహిళా సంఘాల నిర్వహణ,నాయకత్వ లక్షణాలు,ఆర్థిక నిర్వహణ,స్వయం సహాయ గ్రూపుల పనితీరు మెరుగుపరచే పాఠ్యాంశాలు పొందుపరచబడ్డాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..., "మహిళల శక్తివంతీకరణ దేశ అభివృద్ధికి బలం అని అన్నారు. ఈ మాడ్యూల్ మహిళలకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళలు ఆధికారబద్ధంగా వ్యవహరించేలా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది" అని తెలిపారు. కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,డిఆర్‌డిఓ నాగి రెడ్డి,అడిషనల్ డి.ఆర్.డి.ఓ జంగా రెడ్డి డీపీయమ్ లు ఇతర అధికారులు మహిళా సంఘాల ప్రతినిధులు మరియు శిక్షణా బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నగరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష...

### -ఒక్కో డివిజన్ వారీగా వివరాలు ఆరా తీసిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23: జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సుదీర్ఘ సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం మున్సిపల్ అధికారులతో సమావేశమై ఒక్కో డివిజన్ వారీగా వార్డు ఆఫీసర్లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందిని అర్హులుగా గుర్తించారు, ఎన్ని కుటుంబాలకు మంజూరీ పత్రాలు ఇచ్చారు, ఎంత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి తదితర వివరాలను డివిజన్ వారీగా ఆరా తీశారు. తిరస్కరించిన దరఖాస్తులను ఏ కారణాల వల్ల రిజెక్షన్ జాబితాలో చేర్చారు అని ప్రశ్నించారు. చిన్నచిన్న కారణాలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపుతూ ఇందిరమ్మ ఇళ్ల లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హత కలిగి ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత వార్డు అధికారులదేనని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిజామాబాద్ కార్పొరేషన్ ను ముందంజలో నిలుపుదామని అన్నారు. వారం రోజుల అనంతరం తాను మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఒక్కో డివిజన్ వారీగా సాధించిన ప్రగతి వివరాలతో నివేదిక అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిస్తామని, నివేదికలో పొందుపర్చిన వివరాలు తప్పుగా ఉన్నాయని వెల్లడైతే సంబంధిత వార్డు అధికారులే




బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాస్తవ నివేదికలు అందించాలని సూచించారు. ఇంటి స్థలం ఉండి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. మంజూరీలు తెలుపబడిన వారు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా పర్యవేక్షణ జరపాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటి వ్యాధులు సోకకుండా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని డివిజన్లలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే ఈగలు, దోమలు, బొద్దింకలు, పురుగుల నివారణ కోసం అందుబాటులో ఉన్న అన్ని ఆధునిక పద్దతులను అవలంభించాలని అన్నారు. నివాస ప్రాంతం వారీగా శానిటేషన్ పనులను అనునిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి పైప్ లైన్ లకు ఎక్కడైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని, ప్రతి ట్యాంకును శుభ్రం చేయిస్తూ క్లోరినేషన్ జరిగేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ తదితర చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఏర్పాటుకు స్థలం కోసం వినతి పత్రం అందజేత



### - మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 23రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తాహసిల్దార్ మారుతి రెడ్డి,ఎంపీడీవో రాజేందర్ లకు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కోసం మండల కేంద్రంలో స్థలం ఇప్పించాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొలనూరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అల్లేపల్లి రాజారాం, వెంకయ్య గారి రమేష్, మంగళార్తుల ఆంజనేయులు, దొడ్డోజు నరేష్, భాగాల లింగం చారి, వడ్ల రాజు, కొడుమోజు దశరథం, గడీల శ్రీనివాస్, మాజోజు శ్రీనివాస్, గొట్టిముక్కుల బాలయ్య, సరోజ పండరి, న్యాలపల్లి లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, కాళోజి నర్సింలు, బ్రహ్మం, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నర్రగిరికి మరోసారి నమ్మకంగా బాధ్యతలు



### - శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎంపిక
### - కార్మిక హక్కుల కోసం నిరంతరం పాటుపడతానని నర్రగిరి వ్యాఖ్య

శంషాబాద్, జూన్ 23 (తెలంగాణతెలంగాణ):సిపిఐ నాల్గవ మండల మహాసభలో, శంషాబాద్‌కు చెందిన నర్రగి మూడోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ప్రజల సమస్యలపై విపరీతంగా పోరాడిన నర్రగికి పార్టీ మరోసారి నమ్మకాన్ని చూపింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన నర్రగిరి మాట్లాడుతూ "ఇది నాపై పార్టీ నాయకత్వం ఉంచిన అపార నమ్మకానికి నిదర్శనం. గతంలో చేపట్టిన కార్మిక, నిరుపేదల సమస్యలపై పోరాటాలన్నీ గుర్తించి మళ్లీ బాధ్యతలు అప్పగించారు. దీన్ని గౌరవంగా భావిస్తూ, మరింత బాధ్యతాయుతంగా పని చేస్తాను," అన్నారు."కార్మికుల హక్కులు, భద్రతకు సంబంధించిన చట్టాల అమలులో అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వాన్ని ఒత్తిడిచేస్తాం. మౌలిక సదుపాయాల కోసం గ్రామాల్లో పోరాటాలు చేస్తాం. ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నర్రగిరికి అభినందనలు తెలియజేశారు.

# ఎమ్ఎల్సీపీఆర్టీయూటీఎస్ సంఘ కృషి ఫలితం



### - పెండింగ్ బిల్లుల చెల్లింపులకై ప్రభుత్వం నిధుల విడుదల
### - ధన్యవాదాలు తెలిపిన చర్ల మండలపీ ఆర్ టీ యూ టీఎస్ శాఖ

చర్ల జూన్ 23 (తెలంగాణ పత్రిక)ఎమ్ ఎల్ సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డిలు పీ ఆర్ టీ యూ టీ ఎస్ సంఘ పక్షాన పలుమార్లు ఇచ్చిన ప్రాతినిధ్యం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం నేడు రూ 700 కోట్లు విడుదల చేయనుందని, ముఖ్యంగా రూ 270 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెండింగ్ మెడికల్ బిల్లుల చెల్లింపుకు కేటాయించగా ఇప్పటికే జిల్లాల వారీగా మెడికల్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని,మిగిలిన నిధులతో పెండింగ్ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్స్, తుది చెల్లింపులు, వేతన బకాయిల చెల్లింపు కూడ జరగనుందని పీ ఆర్ టీ యూ టీఎస్ చర్ల మండల శాఖ వారు తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లుల సాధనలో ప్రభుత్వాన్ని ఒప్పించి, నిధుల విడుదలకై అవిరామ కృషితో శ్రమించిన ఎమ్ ఎల్ సీ శ్రీపాల్ రెడ్డి, పీ ఆర్ టీ యూ టీ ఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డిలకు పీ ఆర్ టీ యూ టీఎస్ చర్ల మండల శాఖ ధన్యవాదాలు తెలిపారు.

# 69 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు...







**- పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం.**
**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**
**- నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం.**
**- అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి మండలం పెద్దకల్వల పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రోజున రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూపెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చస్తున్నామని,పార్టీలురాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని తెలిపారు కక్ష సాధింపు చర్యలకు మన ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందన్నారు. గతరైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం గ్రామస్థులు నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్మూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గుడిలో భక్తుల సందడి



వేములవాడ, జూన్,23, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించి.కోడె మొక్కులు చెల్లించి, తలనీలాలు సమర్పించుకొని, స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అనుబంధ ఆలయాల్లో కూడా భక్తుల సందడి నెలకొంది.

## రూ.5 వేల ఆర్థిక సహాయం చేసిన హరీశ్ రావు


నంగునూరు, జూన్ 23 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కల్లూరి గాలవ్వ కుటుంబానికి తన్నీరు హరీశ్ రావు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కల్లూరి గాలవ్వ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ విషయాన్ని హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన హరీశ్ రావు తక్షణ సహాయంగా రూ.5 వేలు పంపించారు. ఈ డబ్బులను సోమవారం కల్లూరి గాలవ్వ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉల్లి చిన్న మల్లయ్య, చింతల రాంరెడ్డి, రచ్చ సిద్ధు, చింతల కిష్టయ్య, టేకు శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గట్ల నర్సింగాపూర్ వద్ద బైక్ ప్రమాదం వ్యక్తి మృతి



భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్ 23, (తెలంగాణ పత్రిక)భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన బైక్ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సమాచారం ప్రకారం.. మృతుడు జగన్నాధపురానికి చెందిన చిర్ర సుదర్శన్ (51) కాగా వృత్తిరీత్యా ఆర్.ఎం.పి గా సేవలందించడంతో పాటు రిపోర్టర్ గా కూడా పనిచేస్తున్నాడు. జూన్ 22వ తేదీ రాత్రి 8:30 గంటలకు సమయంలో హుస్నాబాద్ లో జరిగిన బంధువుల ఫంక్షన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా, గట్ల నర్సింగాపూర్ శివారులోని రోడ్డు కల్వర్టు వద్ద కాలువ సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న %ూూ 3జ్గ%5058 నెంబరు బైకు అదుపుతప్పి క్రిందపడి తలపై తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు చిర్ర విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయి బాబు తెలిపారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.6439/CMRF-LOC/2025, Dated:23-06-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:22-06-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Kasarapu Manisha, D/O Mallesham, H.No. 10-2-93, New Urbsn Colony, Vemulawada , RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,50,000 (Rupees One Lakh Fifty Thousand Only) to undergo MMF .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursement of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Kasarapu Manisha,
D/O Mallesham,
H.No. 10-2-93, New Urbsn Colony, Vemulawada ,
RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

వేములవాడ, జూన్,23, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణం అర్బన్ కాలనీ కి చెందిన కాసరపు మనీషా కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియంజేయంగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి 1 లక్ష 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ...

**- శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది..**

నర్సంపేట జూన్ 23 తెలంగాణ పత్రిక బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (జనసంఘ్) వ్యవస్థాపకులు వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం బూత్ 171,172,178,168,148,151, 179 బూతులలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ని , నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, వారి స్ఫూర్తి తోనే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు,దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి



ప్రేరణాత్మకం, విలువలు కోసం కట్టుబడిన వారి జీవితం మనకు స్ఫూర్తిదాయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో... సీనియర్ నాయకులు మల్యాల వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, బీజేవైఎం జిల్లా



నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్,చిలువేరు అన్వేష్ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, కందగట్ల నాగరాజు, పోనుగోడు రవీంద్ర చారి, తౌటమ్ నిశాంత్, ముత్యాల శ్రీనివాస్, మాస్ శివ, చేను నరేష్, తప్పెట్ల సతీష్, శ్రీకాంత్ కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# మత్తు.. జీవితాన్ని చిత్తు చేస్తుంది..!

**- మారకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత..!!**
**- యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు**
**- సాధారపు సదానందం, ఏసీపీ హుస్నాబాద్**

హుస్నాబాద్, జూన్ 23 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూలి యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థి విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి



ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి జీవితాలను చిత్తు చేసుకోవద్దని తద్వారా నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా



ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్ రాజు, హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 ( తెలంగాణ పత్రిక ) భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 వార్షిక సర్వసభ్య సమావేశం సంఘ ఎన్నికలు ఆదివారం నాడు స్థానిక శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు గుడికందుల రవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో రామగుండం ఏజెంట్ల సంఘం నూతన ప్రతినిధులుగా జనగామ సదయ్య అధ్యక్షుడిగా, కటకం సతీష్ ప్రధాన కార్యదర్శిగా, అంబాల బాబు కోశాధికారిగా ఎన్నికయ్యారుఈ కార్యక్రమంలో ఆలిండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ బోయినపల్లి ప్రభాకర్ రావు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు గట్టు రాజయ్య, ప్రధాన కార్యదర్శి పెంచాల రంగారావు, ఆర్థిక కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఎన్నికల నిర్వహణలో వి. తిరుపతిరెడ్డి, ఎస్. రమేష్, కె. సత్యనారాయణ, ఈ. కనకయ్య, వేముల శంకర్, అచ్చే వేణు, భాస్కర కుమారస్వామి, ఆకుల సురేష్, కాశెట్టి శివ, చింతల శ్రీనివాస్, పోలే రాజు, చింతం శ్రీనివాస్, టి.ఆర్. రఘు, కందుల శ్రీనివాస్, ఐ. శ్రీనివాస్, ఎం. సత్యం, ఆర్. రవి, కె. శ్రీధర్, గొర్రె అనిల్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన 500 మందికి పైగా ఏజెంట్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## ఘనంగా వీణవంకలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు...



వీణవంక ప్రతినిధి, జూన్ 23( తెలంగాణ పత్రిక). భారతీయ జనతా పార్టీ వీణవంక ఆధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్బంగా చిత్ర పటానికి నివాళులర్పించి మొక్కలు నాటారు.మొక్కలు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సమ్మక్క గద్దెలు, ప్రభుత్వ స్కూల్,ఎస్సీ కమిటీ హాల్ ప్రాంగణంలో 11 మొక్కలు నాటినారు.గొప్ప దేశభక్తి, దూర దృష్టిగల నాయకుడు, విద్యవేత్త జాతీయ వాది. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ దో నిసాన్ నహి చలేగా నహి చలేగా అంటూ జమ్ము కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు చేయడం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.వారు తన జీవితాన్ని సిద్ధాంతానికి కట్టుబడి అంకితం ఇచ్చారు.బాష,కులం మతం ఏదైనా సరే భారతీయులందరూ ఉమ్మడి సంస్కృతికి వారసులన్నారు.వారి ఆలోచనలో ముందుకు తీసుకెళ్లే మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు నూతన విద్యా విధానం అమలు చేసిందన్నారు.దేశంలో సామాజిక న్యాయం అవసరమని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకునే వారని వారి ఆలోచనకు అనుగుణంగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ సబ్ కా విశ్వాస్ అనే న మంత్రాన్ని అనుసరిస్తుందన్నారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు అందరూ నడుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహారాజు, మడికొండ వెంకటేష్,దామోదర్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, కడమంచి యాదగిరి, దాసరపు అశోక్, దేవాల రెడ్డి అభిలాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మెట్ పల్లి పట్టణ కార్యాలయంలో శ్యామప్రసాద్ ముఖర్జీ బలి దివాస్ వర్ధంతి



మెట్టుపల్లి, 23, జూన్ ( తెలంగాణ పత్రిక ) బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు పాల్గొన్నారు. యాదగిరి బాబు మాట్లాడుతు సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలిడా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర శ్రద్ధాంజలి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ రుద్ర శ్రీనివాస్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఏలేటి నరేందర్ రెడ్డి,గుంటుక సదాశివ్, దొనికెల నవీన్, సు%శీ%కేటి విజయ్, తోకల సత్యనారాయణ,బొడ్ల నగేష్, బాతు భాస్కర్, కృష్ణమూర్తి, అనిల్ గౌడ్, ముక్క నరేష్,బొడ్ల ఆనంద్, భోగ దత్తు,జెట్టి రూపేష్, గుంటుక హనుమాన్లు, శ్రీనివాస్ శేఖర్, అంబల్ల జగన్, దండికే నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య**

రాయికోడ్ జూన్23 తెలంగాణ పత్రికఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక. సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు సోమవారం రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును. భూమి పూజ చేశారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు మాట్లాడుతూ రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారురాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారుగత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు మంజూరైన లబ్ధిదారులు సొంత



ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునీచ్చారులబ్ధిదారులు మాట్లాడుతూగతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో సోమవారం మధ్యాహ్నం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ (సతీష్) కులకర్ణి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు సతీష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏడకులపల్లి మోహన్ మాజీ ఎంపీటీసీ జి. విట్టల్ మాజీ ఎంపీటీసీ మంజుల ఆనంద్ మండల మైనార్టీ నాయకులు రఫిక్ నాయకులు సంగమేష్ పత్ర నర్సింలు విఠల్ మొల్ల మైద్దీన్సబ్ వెంకట్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా చేస్తాం...

**- ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు రానివ్వము**

**- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

ముస్తాబాద్ ప్రతినిధి 23 జూన్ (తెలంగాణ పత్రిక)రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని చిప్పలపల్లి మరియు చికోడ్ గ్రామంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ



అయ్యాయి అన్నారు.అలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు.సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను,చికోడు గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పు రమేష్, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు, చిప్పలపల్లి మరియు చీకోడు గ్రామ ప్రజలు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వ్యవసాయ ప్రణాళికపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**- రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు రుణాలు అందించాలి**

**- రైతాంగ సమస్యలపై జులై 7న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు**

**- ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశ నిర్ణయం**

నర్సంపేట జూన్ 23 తెలంగాణ పత్రిక ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు రుణాలు పరికరాలు సరిపడా అందించే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించి భూసార పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లపు ఉపేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు పరిష్కార మార్గాలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా విత్తనాలు ఎరువులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెంది నాణ్యతలేని నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి అవుతున్నాయని రైతాంగం తెలియక మోసపోతున్నారని గత సంవత్సరం




రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల ఎకరాల్లో నాణ్యతలేని విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అలాగే రైతుల పంటల పెట్టుబడి కోసం పంట రుణాలను అందించే విధంగా రుణ ప్రణాళికను సైతం ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విత్తన కంపెనీలపై కనీస పర్యవేక్షణ లేదన్నారు. రైతుల భూములను పరిశీలించి భూసార పరీక్షలు కూడా చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో పది లక్షల మంది రైతులు భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా పేరుతో కాలం వెలదీస్తూ మార్కెట్లో జరిగే దోపిడిని పట్టించుకోకపోవడం ఆందోళనకరమని ఇలాంటి పరిస్థితిలో ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా జూలై 7న మండల డివిజన్ కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై కేంద్రీకరించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు ఏపూరి సోమన్న నాగెల్లి కొమురయ్య కుర్ర రవీందర్ గౌడ్ మారం నర్సింహారెడ్డి వక్కల కిషన్ ధీరావత్ మోహన్ నాయక్ ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నేతలు...

తెలంగాణ పత్రిక చారకొండ నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లురవి మరియు కలకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి స్థానికే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో చంద్రాయన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్, నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలు . బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి గతం పది సంవత్సరాల లో చంద్రయన్ పల్లి గ్రామాన్ని ఎలాంటి పనులు చేయకపోవడంతో పాటు ఉన్న చెరువును తొలగించి రిజర్వాయర్ని చేస్తానమ్మా పనులు మొదలుపెట్టి మధ్యలోనే ఆపి మాకు ఎంతో అన్యాయం చేసిందని వారన్నారు. అలాగే చంద్రాయన్ పల్లి గ్రామానికి బీటీ రోడ్లు గురించి మాజీ ఎమ్మెల్యే జైపాల్ పట్టించుకోలేదు. ఓట్లు వేసి గెలిపించిన మా చంద్రాయన్ పల్లి గ్రామానికి ఎలాంటి పనులు గ్రామానికి చేయలేదని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బీటి రోడ్లు



వేస్తున్నందుకు ఎంతో సంతోషంగా భావిస్తూ అందుకే టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామంటూ వారన్నారు. అలాగే మన ప్రాంతం ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కలకుర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతూ ఉండడం చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు వివరించారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిన బిఆర్ఎస్ నేతలకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసి పార్టీలో పై స్థాయికి ఎదగాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి అంతర్జాతీయంగా రాణించాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. క్రీడాకారులకు అంతర్జాతీయ ఒలంపిక్స్ డే శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల.సమాజంలోని నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తూ తమ ప్రతిభతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.,ఒలంపిక్స్ డే,సందర్భంగా సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ప్రకాశం స్టేడియం వరకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్ నిర్వహించారు. ఒలంపిక్ రన్ ను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్,జితేష్ వి పాటిల్, ఒలంపిక్



జ్యోతి, వెలిగించి, ప్రారంభించగా కొత్వాల,పాల్గొని క్రీడాకారులకు ఒలంపిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడా నైపుణ్యం కనపరచాలన్నారు, క్రీడల వలన చెడు వ్యసనాలను దూరం చేసుకోవచ్చని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగిరెడ్డి, యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కే మహిదర్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జి వి కె ఫ్యామిలీ హొటల్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ : జూన్ 23 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ నందు పాత సాయి బిందు రెస్టారెంట్ బిల్డింగ్ లో నిర్వహకులు నడిగూడెం మాజీ ఎంపీపీ కాసాని విమల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జివికె ఫ్యామిలీ హొటల్ అండ్ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రెస్టారెంట్ యజమానులు స్థానికులకు ఉపాది అవకాశాలు కల్పించి నిరుద్యగులకు జీవన భృతి కల్పించాలన్నారు. వ్యాపార వాణిజ సంస్థల ఏర్పాటుతో పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మాజీ ఎమ్మెల్యే వెన్నెపల్లి చందర్రావు, ముత్తావరపు పాండురంగారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,దేవ బత్తిని రమేష్, గడ్డం మల్లేష్ యాదవ్, బూతుకూరి వెంకటరెడ్డి, యజమాన్యపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట లో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు.

అక్కన్నపేట జూన్ 23 (తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు కొలకాని వెంకటేష్ , జంగపల్లి రాజుగారి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ1951లో భారతీయ జన సంఘ్ పార్టీని ఏర్పాటు చేశారని అనంతరం జమ్ము కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని అన్నారు 1953 జూన్ 23.న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పద పరిస్థితుల్లో జైల్లోనే మరణించారని వారి ఆశయాలను కొనసాగిస్తూ రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మేడ బోయిన స్వరూప, బిజెపి మండల మహిళామోర్చా నాయకురాలు కుంట స్వప్న రెడ్డి, చిట్యాల సౌజన్య, మండల ఉపాధ్యక్షులు మోటే ఐలయ్య, మండల కార్యదర్శులు బసిరెడ్డి రాకేష్ రెడ్డి, భానోత్ అనిల్ కుమార్, మాజీ మండల కార్యవర్గ సభ్యులు మేడబోయిన స్వామి, గొల్లపల్లి విష్ణు, సీనియర్ నాయకులు చిర్రం రాజయ్య, మాజీ బూత్ అధ్యక్షులు గొట్టం సాయి,మండలనాయకులు బొడిగె ప్రవీణ్, భువనగిరి శ్రావణ్ ,రిషికేష్ బొమ్మ శేఖర్, గిరవేణి చంటి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ పాఠశాలపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

**- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థ**

**- పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి**

హుస్నాబాద్ జూన్23 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలోని ఆల్ ఫోర్స్ విద్యా సంస్థ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందని అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి కి బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇస్తారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపార సంస్థలుగా మార్చేశారని, పుస్తకాలు డ్రెస్సులు ఇతర సామాగ్రిల పేరిట వేళలో రూపాయలను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని అందుకే ప్రజావాణిలో ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని దాదాపుగా అన్ని ప్రైవేట్ పాఠశాలలో ఇదే దందా కొనసాగుతుందని విద్యార్థులకు చదువుపై శ్రద్ధ చూపించవలసిన పాఠశాలలు ఫీజులే ముఖ్యమనే రీతిలో పనిచేస్తున్నాయని విద్యార్థుల భవిష్యత్తు ఎటు పోయిన వారికి అవసరం లేదు కాని అధిక మొత్తంలో ఫీజులు కట్టవలసిందేనని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కూడా లేవని విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం మరియు అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన వంటి సౌకర్యాలు లేకుండానే ప్రవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని,అలాంటి పాఠశాలలను అధికారులు పర్యవేక్షించి తనిఖీలు చేపట్టి వాటిపై వెంటనే జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# చంద్రాయనపల్లి అభివృద్ధికి కృషి చేస్తాం...

**- ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే**

**- బైరాపురం నుండి గోకారం వరకు 4.48 బీటీ రోడ్డు నిర్మాణం**

**- పైలెట్ ప్రాజెక్టుగా చంద్రాయన్ పల్లి గ్రామం**



తెలంగాణ పత్రిక చారకొండనాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని కల్వకుర్తి నియోజకవర్గంనికి సంబంధించిన చంద్రాయన్ పెల్లి గ్రామంలో బీటి రోడ్డు నిర్మాణం సి ఆర్ ఆర్ నిదుర నుంచి నాలుగు కోట్ల నలభై ఎనిమిది కోట్లతో బైరాపూర్ వయా చంద్రాయన్ పల్లి గ్రామం నుండి గోకారం వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కల్వకుర్తి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ కమిటీ ఠాగూర్ బాలజి సింగ్ భూమి పూజ కార్యక్రమం చేశారు. చంద్రాయన్ పల్లి గ్రామానికి ఉన్న ఏకైక సమస్య వీటి రోడ్లు లేకపోవడం ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న ఆ కలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో జరగడం ఎంతో సంతోషమని మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాంబయ్య గౌడ్ అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న కలను నిజం చేస్తున్నందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి డాక్టర్ మల్లు రవికి ధన్యవాదాలు తెలిపారు అలాగే మారుమూల గ్రామమైన మా గ్రామానికి చెరువు రిజర్వాయర్ సమస్యతో పాటు చాలా సమస్యలు ఉన్నాయి అవి పరిష్కరించాలని కోరారు . ఇల్లు లేని పేదవాళ్లు చాలామంది మా గ్రామంలో నివసిస్తున్నారు వారికి ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి ఇవ్వాలని కోరారు అలాగే పైలెట్ ప్రాజెక్టుగా మా గ్రామాన్ని తీసుకోవాలి అని కోరగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సాంకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రాయన్ పెల్లి గ్రామం అంటే ఎంతో ఇష్టం అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి కారణమైంది అని ఆయన అన్నారు. చంద్రాయన్ పల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్లును అర్హులైన వారి అందరికీ ఇస్తాము . పైలెట్ ప్రాజెక్టు కింద చంద్రాయన్ పల్లి గ్రామాన్ని తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే రిజర్వాయర్ అతి తొందరలో పనులు మొదలవుతాయి అని అన్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టి మధ్యలోనే ఆపి గోకారం చెరువును ఆయకట్టను తొలగించి ఇక్కడ ఉన్న ప్రజలకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే కదిరి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ చాలామంది మచ్చ కార్లు చెరువు పైన ఆధారపడి ఉన్న జీవితాలు ఎంతోమంది ఉన్నారు. వారికి తీరని లోటుగా గత ఎనిమిది సంవత్సరాల నుండి వాళ్ళ జీవనోపాధి పైన మట్టి కొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి ఒదుకు సంతోషంగా భావిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం పైన నమ్మకంతో మాకు ఓట్లు వేసి గెలిపించినందుకు బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేపడుతున్నాము. అలాగే తొందరలోనే రిజర్వాయర్ పనులను మొదలు పెడతామని మాట ఇచ్చారు.అలాగే చంద్రాయన్ పెల్లి నుండి అప్పారెడ్డిపల్లి గ్రామానికి బేటి రోడ్డు నిర్మాణం చేస్తామని ఆయన అన్నారు. దళిత బంధు రానివారికి దళిత బందిస్తామని అన్నారు. బ్యాంకులో ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారం చేస్తానని ఎంపీ మల్లు రవి అన్నారు. అలాగే మల్లు రవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన చంద్రాయన్ పల్లి గ్రామానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ ను ఎంపీ మల్లి రవి కోరారు. ఎలాంటి సమస్యలు లేకుండా చేయాలని చెప్పారు. ఈ గ్రామ ప్రజలకు ఈ గ్రామాన్ని అభివృద్ధి వైపు మళ్ళించాలని ఎంపీ మల్లురవి ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ మాజీ జెడ్పిటిసి ఠాగూర్ బాలాజీ,కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ యాదవ్,భూపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పార్టీ సీనియర్ నాయకులు బాధగొని సాంబయ్య గౌడ్,డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు బాలరాం గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్,మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు,పార్టీ అధ్యక్షులు చిలికేశ్వరం నారయ్య,కోట్ర సురేష్,జెసిబి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ నెంబర్ రమేష్,పల్లె కల్పన,చారకొండ మండల నాయకులు,వెల్దండ మండల నాయకులు కార్యకర్తలు,ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తికి ప్రతీక ఒలింపిక్ రన్...

**- గూడెంలో ఘనంగా ముగిసిన ఒలంపిక్ రన్**

**- ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్ జీవి పాటిల్, ఒలంపిక్ చీఫ్ ప్యాట్రన్ నాగా సీతారాములు**





కొత్తగూడెం ఆర్ సి జూన్ 23 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించిన 2025 ఒలంపిక్ డే రన్ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఒలంపిక్ చీఫ్ ప్యాట్రన్ నాగా సీతారాములు, డైసో పరంధామ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జిల్లాలో క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు ప్రత్యేకించి సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేయడమే కాక నూతన స్టేడియంలను అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు. క్రీడలకు పుట్టినిల్లైన భద్రాద్రి జిల్లా నుండి ఎందరో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని చెప్పారు. ఇదే పరంపరను యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ చీఫ్ ప్యాట్రన్ సాబీర్ పాషా,మాజీ డీసీఎంస్,చైర్మన్ కొత్వాల.శ్రీనివాసరావు,ఒలంపిక్ జిల్లా చైర్మన్ కే మహిధర్, ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీరాజేంద్రప్రసాద్,అధికారులు,అనధికారులు,వివిధ క్రీడల కోచ్ లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ ఫైర్..

**- నీ స్వగ్రామంలో చేసిన అభివృద్ధి ఏంటి?**

**- విదేశాల్లో పర్యటించేందుకే ప్రాధాన్యత నా?**

**- రూ. 1000 కోట్ల సంగతి ఏంటి?**

**- ఎమ్మెల్సీగానైనా నువ్వు చేసిన అభివృద్ధి ఏది?**



హుజురాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండలంలో చేసిన అభివృద్ధి ఎక్కడ? అని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ మద్దుల ప్రశ్నించారు. కనీసం గా సొంతూరుని కౌశిక్ అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా సుమారు రెండేళ్లు ఉన్న, ఎమ్మెల్యేగా ఏడాది దాటుతున్నా నియోజకవర్గ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ ను విమర్శించడానికి బీఆర్ఎస్ నాయకులకు నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి రూ.1000 కోట్లు అని చెప్పి.. కనీసంగా నియోజకవర్గంలో పట్టించుకోకుండా.. విదేశీ పర్యటనలు చేస్తూ.. కాలాన్ని వెల్లదీస్తున్నారని విమర్శించారు.నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే జననేత ప్రణవ్ బాబు అని వెల్లడించారు. ఎమ్మెల్సీగా ఉండే సైతం హుజురాబాద్ నియోజకవర్గానికి పైసా పనిచేయని నాయకుడు కౌశిక్ రెడ్డి అని విమర్శించారు. తన సొంత మండలం అయిన వీణవంకలో డబుల్" బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించాలనే సోయి లేని నేత ఎమ్మెల్యే అని ప్రశాంత్ విమర్శించారు. "డబుల్" ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్న .. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్.. ప్రజా క్షేత్రంలో చేస్తున్న పనుల గురించి జనం అందరికీ తెలుసని వెల్లడించారు. ప్రణవ్ బాబు తాత ల కాలం నుంచి ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజా సేవ చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యేకు రాజీనామా చేసి మరోసారి గెలిచే దమ్ముందా? అని సవాల్ విసిరారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం చేసిన పనులు ఏమిటో కౌశిక్ రెడ్డి చెప్పాలని అడిగారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ప్రజాక్షేత్రంలో చర్చకు కాంగ్రెస్ నాయకులు అయిన తాము సిద్ధమని స్పష్టం చేశారు. ప్రణవ్ కనీసం గా వార్డు మెంబర్ గా గెలవలేదని గులాబీ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, కానీ, ఆయన తాతల కాలం నుంచి రాజకీయం ఆ కుటుంబం నుంచి కొనసాగుతున్నదని, ఆ సంగతి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మరోసారి తమ జననేత ప్రణవ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# దేశ సమైక్యతకు పరితపించిన నేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

**- బత్తుల శంకర్ బాబు, బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు.**

**- ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు.**

హుస్నాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)భారతదేశ సమైక్యతకు సమగ్రతకు పరితపించిన మహా నేత డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అలాంటి వ్యక్తి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు అన్నారు.సోమవారంహుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా దేశ ఐక్యత కోసం పరితపించిన ఆ మహానేతకు బీజేపీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన ఏకైక రాజకీయ నాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. 2019 డిసెంబర్ 6న జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే రాజ్యాంగ అధికరణం 370ని రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయం సాకారమైందన్నారు. కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు కోసం గూరుజీ పోరాటాన్ని ప్రారంభించగా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ముందుకు తీసుకెళ్లారని 'ఏక్ దేశ్ మే, దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషన్ నహీ చలేగా' ( ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలకు స్థానం లేదని) ఉద్ఘాటిస్తూ ఉధృతంగా పోరాడి భారత్ లో కాశ్మీర్ ను విలీనం చేయాలన్న పిలుపు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతిధ్వనించేలా శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోరాడిన వ్యక్తిగా ఆయన అభివర్ణించారు . ఆ రోజుల్లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోకి ప్రవేశించడానికి అనుమతి అవసరం. ఈ ఆంక్షలను ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారుఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు బోనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, కాదాసు నర్సయ్య, అశాడపు శ్రీనివాస్,హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్, వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, మండల కార్యదర్శులు బసిరెడ్డి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్, మహిళా మోర్చా నాయకురాలు మేడవేని స్వరూప, కుంట స్వప్న, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, లింగాల శ్రావణ్, నల్లా కుమార్, వొద్దుల అశోక్, సిరికొండ రమేష్, దాసరి లక్ష్మీ నారాయణ, మల్లెత్తుల మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ బ్యాండ్ ట్రైనింగ్ లో మెదక్ జిల్లా రెండవ స్థానం పొందినందుకు



### - మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు సిబ్బందిని అభినంధించార

వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 23 (తెలంగాణ పత్రిక):ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 5 తేదీన ప్రారంభం అయ్యి జూన్ 20 వ తేదీన జరిగిన పస్సింగ్ అవుట్ పరేడ్ లో బాగంగా మెదక్ జిల్లా 2 వ స్థానం పొందడం జరిగింది.అతి తక్కువ సమయం లో మంచి శిక్షణ పొంది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండవ స్థానం పొందినందుకు గాను జిల్లా ఎస్పీ అభినంందించి రివార్డు మంజూరు చేశారు.భవిష్యత్తులో జరిగిబోయే పోలీస్ డ్యూటీ మీట్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కు సెలెక్ట్ కావాలని అన్నారు.రిఫ్రెష్ కోర్స్ లో బాగంగా మెదక్ జిల్లా కు చెందిన నార్కోటిక్ (డాగ్) జగిలానికి కూడా రెండవ స్థానం పొందనందుకు జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ ఆర్ ఐ లు రామ కృష్ణ శైలందర్ ఆర్ఎసై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు



గజ్వేల్ టౌన్, జూన్ 23,(తెలంగాణ పత్రిక): డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్బంగా సోమవారం గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి



### - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 23 ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు,వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 61 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు వాటి నిర్మూలన యోగాతో కూడిన జీవన విధానంతోనే సాధ్యం

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు) జూన్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాఫర్:శనివారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో వైద్య %ఆ% ఆరోగ్య శాఖ, ఆయుష్ శాఖ మరియు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని గిరిజ భవన్ లో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలు మరియు "నషా ముక్త్ భారత్ అభియాన్" వారోత్సవాల ప్రాంభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ముందుగా యోగా ట్రైనర్ గారి నేతృత్వం లో యోగా కి సంబంధించిన వివిధ ఆసనాలు వేయించడం జరిగింది. అనంతరం వివిధ రకాల దయ మెళకువలను నేర్పి జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకరమనిషి ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందినా తను ఏంటి అన్నది తెలుసుకోలేక పోతున్నాడని, అసలు మనం అంటే ఏంటి, మనిషి మనిషిగా బ్రతకాలంటే పాటించవలసిన జీవన విధానం ఏంటి అనేది యోగా మనకు నేర్పుతుందని అన్నారు. ప్రేమ, సహనం, శాంతం, అహింస వంటి ఎన్నో గొప్ప గుణాలను యోగా మనకు నేర్పుతుందని అన్నారు. ధ్యానం చేయడం వలన మన ఆలోచనల మీద మనకు ఇయంత్రణ వచ్చి ప్రతీ వ్యక్తి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు.నేడు సమాజం ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా కూడా, వివిధ రూపాల్లో మత్తు, మాదక ద్రవ్యాలు యువతను చెడు వ్యసనాలకు బానిసను చేస్తున్నాయని, కావున మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు అని అన్నారు. సమాజం ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజ వినాశనం కూడా అంతే వేగంతో మన మధ్యలో మత్తు, మాదక ద్రవ్యాల రూపం లో పొంచి ఉందని అన్నారు. ఆధునికత మాటున యువత పెడదారులు పట్టడం కూడా సమాజాన్ని ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తుందని అన్నారు. యువత సత్ప్రవర్తన తో ఉంటూ చెడు వ్యాసనాలకు దూరం గా ఉంటూ ఎంచుకున్న లక్ష్యం వైపు ఎదగాలని, యోగ, ధ్యానం తోనే అది సాధ్యం అని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ మాట్లాడుతూ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి ఉండాలని, మత్తు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మంచి జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని, కావున చక్కటి ఆరోగ్యకమైన ఆహారం తీసుకుంటూ ఈ సమాజానికి బలమైన శక్తి గా యువత ఎదగాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ ఇనుప కండరాలు %-% ఉక్కు నరాలు కలిగిన యువతే ఈ దేశానికి శక్తి అని స్వామి వివేకానంద అన్నారు. సాంకేతిక అభివృద్ధి లేని రోజుల్లో ఈ మత్తు మాదక ద్రవ్యాల వినియోగం అంతగా వ్యాప్తి చెందలేదని కానీ, సాంకేతికత అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో చెడు ఎంత దూరంలో ఉన్నా వెంటనే వ్యాప్తి చెందుతుందని అన్నారు. అనంతరం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయో వృద్ధుల సమాజం శాఖ ఆధ్వర్యంలో మత్తు, మాదక ద్రవ్యాల నిరోధానికి సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. చివరగా "నషా ముక్త్ భారత్" కి సంబంధించి మాదకద్రవ్యాల నిర్మూలనకు అంతా కట్టుబడి ఉంటామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం వైద్య %ఆ% ఆరోగ్య




ఆరోగ్య అధికారి వేణు గోపాలరావు మాట్లాడుతూ "దేశంలో మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన మిషన్ పరివర్తన కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు".అనంతరం మిషన్ పరివర్తన సంబంధించిన ప్రతినిధులు డ్రగ్ అంటే ఏమిటి డ్రగ్స్ ఎన్ని రకాలు అని వివరించారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మనిషి శారీరకంగా తాత్కాలికమైన శక్తి ని, మానసికంగా ఉద్రేకాన్ని పొందినప్పటికీ దాని ప్రభావం తగ్గిన తరువాత మతి మరుపు, నరాలు బలహీనమై కాలు చేతుల్లో పట్టు కోల్పోవడం, కొన్ని సందర్భాల్లో విచక్షణ కోల్పోవడం, దాడులకు పాల్పడటం లేదా హత్యలు చేసే పరిస్థితి కి దిగజారడం వంటి సమస్యలు వస్తాయని అన్నారు. సమాజం ప్రశాంతంగా ఉండాలంటే మత్తు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని లేనిచో ఈ సమాజ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ఎవరో ప్రోత్సహించారని తొందర పడరాదని, లేదా అవమానించారని నిరాశకు లోను కారాదని, యువత మంచి లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన వైపు దృష్టి సారించాలని సూచించారు. ఎవరైనా మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్లు లేదా మత్తు, మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే లేదా మైనర్ పిల్లలకు ఏమైనా హాని కలిగే ప్రమాదం ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 112 లేదా 1098 కి అలాగే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. చివరగా మాట్లాడుతూ నేటి యువతే రేపటి సమాజానికి భాధ్యతాయుతమైన పౌరులని కావున, యువత చెడు వ్యాసనాలకు లోను కారాదని, సాటి వారి పట్ల ముఖ్యం గా అమ్మాయిల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చాలా సున్నితమైన అంశం అయినప్పటికీ మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖ, యాంటీ నార్కోటిక్స్ విభాగము, డబ్ల్యు సి డి , ఎస్సి శాఖ వంటి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి'కి ఫిర్యాదుల వెల్లువ...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 23 ( తెలంగాణ పత్రిక) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 99 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవెన్యూ శాఖ 54 వ్యవసాయ శాఖ 17, జిల్లా గ్రామీణ అభివృద్ధికి,6,జిల్లా పంచాయతీ శాఖ 5, సర్వే లాండ్స్ 4,జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 2,జిల్లా వైద్య ఆరోగ్య 2,ట్రాన్స్కో, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా అటవీ శాఖ,ఆర్ అండ్ బి,ఎంప్లాయిమెంట్ ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా



అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్లు,వన మహోత్సవం , సీజనల్ వ్యాధులు,ఎరువులు,భూ భారతి,ఆయిల్ ఫామ్ సాగు వంటి వాటి పై కలెక్టర్ సమీక్షించారు.ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేయాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు.ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించి,పంటలు వేసుకునేలా చూడాలన్నారు.



భూభారతిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన పనుల పై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ కళాశాలలో వృత్తి విద్యార్థులకు అప్రెంటిషిప్,కమ్ జాబ్ మేళా...




### -ముఖ్యఅతిథిగా ఇంటర్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య

### - పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ చారుమతి దేవి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్23 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ వెస్ట్ మారేడు పల్లి కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల కోసం అప్రెంటిషిప్,కమ్ జాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఇంటర్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య,ఇంటర్ విద్య జాయింట్ డైరెక్టర్ వెంకయ్య నాయక్,జాయింట్ సెక్రటరీ జ్యోష్న రాణి,కస్తూర్బా




జూనియర్ కళాశాల సొసైటీ కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్,ట్రెజరర్ సురేందర్ రావు,ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ చారుమతి దేవి, స్కిల్ డెవలప్మెంట్ సతీష్ రెడ్డి,కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ కంపెనీలను, నిరుద్యోగ యువతను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి,ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.చదువు పూర్తయిన వెంటనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశమని,నిరుపేద కుటుంబాల పిల్లలకు ఇది గొప్ప అవకాశమని వివరించారు.అనంతరం జిల్లా విద్యాధికారి ఒడ్డన్న మాట్లాడుతూ ఈ మేళాను విజయవంతం చేయడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి,గత వారం రోజులుగా పరిశ్రమల సర్వే నిర్వహించి,విద్యార్థులకు కంపెనీలకు సమాచారం అందించామన్నారు. మొత్తం 53 కంపెనీలు 572 విద్యార్థులను ఇంటర్వ్యూ లు నిర్వహించారు. సెలెక్ట్ అయిన తర్వాత నేరుగా విద్యార్థులకు సమాచారాన్ని అందజేస్తారు.అలాగే జిల్లాలోని 22 ప్రభుత్వ 30 ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్,లెక్చరర్లు, వికారాబాద్, రంగారెడ్డి,నాగర్‌కర్నూల్, నిజామాబాద్,ఖమ్మం జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.గత మూడు సంవత్సరాల్లో వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు మేళాలో పాల్గొన్నారు. అనేక కంపెనీలు ఈ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి.వీరిలో చాలామంది విద్యార్థులు ఎంపిక అయ్యారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం కృష్ణ ఆదిత్య,జ్యోష్న రాణి కాలేజీ ప్రిన్సిపాల్ చారుమతి దేవి మెమెంటు ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ ప్రోగ్రాం లో ప్రత్యేక ఆకర్షణగా భరతనాట్యం చేసిన కుమారి తనిష్క ను శాలువా సన్మానించారు.అలాగే విద్యలో ఉత్తమప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా మహిళా కళాశాల లెక్చరర్లు,సిబ్బంది,ఈ జాబు మేళ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# గచ్చిబౌలి డివిజన్ నూతన కార్యవర్గ నియామకం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 23,పార్టీ పదవులలో నియమితులైన ప్రతి ఒక్కరు అందరినీ కలుపుకుపోతూ, డివిజన్ లోని ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని సూచించిన.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈరోజు మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ ప్రభారి కేశవరావు , గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు శివాసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు సంక్షేమం గురించి బూత్ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు, రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి , అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి డివిజన్ లో కాషాయ జెండా ఎగరవేయాలని కోరారు, పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై, ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ, అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు, డివిజన్ కు సంబంధించిన బూత్ కమిటీలను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు, ఈరోజు డివిజన్ లో పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, హేమ నళిని, కిషన్ గౌలి, నరేందర్ యాదవ్, సంజీవ, సతీష్ గౌడ్, దుర్గారామ్ ,ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ముదిరాజ్, బబ్లూ సింగ్, కార్యదర్శులు రంజిత్ పూరి, రీతిక, దినేష్ యాదవ్ కోశాధికారి లలిత సూర్య సత్య సుధా ,ఎస్టీ మోర్చ అధ్యక్షులు దేవరకొండ గోపాల్, మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి , బీజేవైం అధ్యక్షులుగా సామ్రాట్ గౌడ్ , మరియు బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, మీన్ లాల్ సింగ్, అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, వరలక్ష్మి ధీరజ్ ,నరసింహా రావు, రవీందర్ రెడ్డి , నరేంద్ర గౌడ్, అమర్ యాదవ్ ,శ్యామ్ యాదవ్ , శివా , విశ్వనాథ్, విశాల్ సింగ్, శ్యాంలేట్ నందు, మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 23:రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ నగరం సైఫాబాద్ లో ఉన్న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం వద్ద పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా... తెలంగాణ కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఐఏఎస్డా.ఇ.నవీన్ నికోలస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాలి.కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలల్లో విద్య వ్యాపారాన్ని అరికట్టాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25% ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వాలి.విద్యాహక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లేకుండా నెలకొల్పుతున్న శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి అని డిమాండ్స్ చేశారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ధర్నా



సంగారెడ్డి జూన్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి కలెక్టర్ ముందు బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఎస్ టి, మరియు ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులు, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 2023, 2024, 2025, సంవత్సరానికి రావాల్సిన బకాయిలు 200 కోట్లు రెండు సంవత్సరాలకు పైగా ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని బకాయిలు ఉండడంతో తమ పిల్లలను యాజమాన్యం పాఠశాలకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ హాస్టల్ లను తెరిపించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్నటువంటి గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, మరియు అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మానిటరింగ్ మెంబర్ పంబల్ల దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్ నాయక్ పద్మజ మంజుల లక్ష్మణ్ సంతోష్. పాల్గొన్నారు ధర్నా జరిగిన తర్వాత జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ హాస్టల్ లను కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందజేశారు.

# కాంగ్రెస్ హయంలోనే నూతన రోడ్లు..

**- కాంగ్రెస్ హయంలోనే నూతన రోడ్లు..ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**

**- బీ.ఆర్.ఎస్ పార్టీ మోసపూరిత పార్టీ..**

**- మండలాలను అనుసంధానం చేస్తూ నూతన డబల్ రోడ్డు నిర్మాణాలు..**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు 6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాంమని త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించామని. నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులుతహసీల్దార్,ఆరెండిబి ఏ ఇ లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతూష్ రావు, అర్షణాలి వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకట్వేశ్వర్ రావు, నర్వారీ సుధాకర్రెడ్డి, రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి,%తీ%కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన పుణ్యాత్ముడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

**- రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి నేతల నివాళి**

సిరిసిల్ల టౌన్ జూన్ 23తెలంగాణ పత్రిక బిజెపి సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన సోమవారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్మృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తుడు దూర దృష్టి గల నాయకుడు విద్యావేత్తగా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని పేర్కొన్నారు. దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు అనే చట్టాన్ని తిరస్కరించి అఖండ భారత దేశం కోసం తన జీవితాన్ని అర్పించిన పుణ్యాత్ముడు అని పేర్కొన్నారు. ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని లక్ష్యం కోసం కృషిచేసి తన జీవితాన్ని త్యాగం చేసిన ముఖర్జీ స్వప్నం నేడు ప్రధాని మోడీ నేతృత్వంలో సాకారం అవుతుందన్నారు. జూన్ 23న అతని వర్ధంతి గానే కాకుండా రాజ్యాంగం నుండి ఆర్టికల్ 370 ను తొలగించేందుకు సంకల్ప దివస్ గా కూడా జరుపుతున్నట్లు తెలిపారు. జనసం వ్యవస్థాపక అధ్యక్షులుగా అతని నాయకత్వంలో భారతీయ జనసంఘకు మొదటి సార్వత్రిక ఎన్నికల్లో మూడు లోక్ సభ స్థానాలు దక్కయని గుర్తు చేశారు. భారతదేశ ఆర్థిక స్వావలంబన సాధించాలన్న ముఖర్జీ భావనను అతను చూపిన మార్గం ని ప్రధాని మోడీ అనుసరిస్తూ దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. దీనికి మేక్ ఇన్ ఇండియా అనేది ఒక పునాది అని వివరించారు. దేశం స్వయం సమృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ఆత్మ నిర్భయ భారత్ అభియాన్ ని అమలు చేస్తూ దేశం ముందుకు సాగుతుందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పయనిస్తోందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన వంటి పథకాలు బ్రహ్మాండంగా అమలవుతున్నాయన్నారు. దేశంలో మొదటిసారిగా రూపాయలు 12. 75 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్న వ్యక్తులకు జీరో ఆదాయపు పన్ను అమలవుతుందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించిందని, అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం పది శాతం ఈ డబ్ల్యూ ఎస్ కోటాను ప్రవేశపెట్టిందని వివరించారు. దేశంలో గిరిజన యోధుల త్యాగాలను గౌరవిస్తూ బిర్సా ముండా జయంతిని జన జాతి గౌరవ్ దివస్గా బిజెపి ప్రకటించింది అన్నారు.



ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మ్యాన రామప్రసాద్, బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, కార్యక్రమ కన్వీనర్ కరిపెల్లి ప్రభాకర్, కో కన్వీనర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగుల శ్రీనివాస్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వైశాలి, రాష్ట్ర జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు గిరిప్రదక్షిణకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్ నీ ఆహ్వానించిన భక్తులు




కొడిమ్యాల, జూన్ 23.( తెలంగాణ పత్రిక ): జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను గిరి ప్రదక్షిణ హనుమాన్ భక్తులు కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి మన కొండగట్టు గిరి ప్రదక్షిణకు రావలసిందిగా ఆహ్వానించారురావాలని కొడిమ్యాల మండలంలోని కొండగట్టు గిరిప్రదక్షణ హనుమాన్ భక్తులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మామిడాల సుమంత్. కడారి మల్లేశం, బండ రవీందర్ రెడ్డి. వడ్లకొండ నర్సయ్య, కాసాని లచ్చన్న.ఏగుర్ల పోశయ్య. వినుకొండ ప్రభాకర్రెడ్డి,కుంట శ్రీనివాస్,కుంట రవి, వీరబత్తిని గణేష్,పొన్నగంటి సత్తయ్య. గాజం రాజు.వారితో పాటు బీజేపీ నాయకులు రేకులపల్లి రవీందర్ రేడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలి

**- ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 23 ( తెలంగాణ పత్రిక ) ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జిల్లాలో పెంచేందుకు వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని, సబ్సిడీ, డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరితగతిన జరిగిపోవాలని, రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు, రైతులకు సబ్సిడీ త్వరితగతిన అందించాలన్నారు. ప్రస్తుత సంవత్సరం 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకునేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 880 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ త్వరగా అందించాలన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చాలా అద్భుతంగా వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్ లో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేసామని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానల్ లలో ఆయిల్ పంప్ పంటలు సాగు చేస్తున్న రైతులకు వస్తున్న ఆదాయం వివరాలతో మంచి ప్రోగ్రామ్ ప్రసారం అయ్యేలా చూడాలని అన్నారు. 100 ఎకరాల వరకు ఒకే స్ట్రెచ్ లో రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే కంపెనీ ప్రతినిధులు ఆయిల్ మిల్ ఏర్పాటు చేస్తారని అన్నారు.10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతులను ముందు టార్గెట్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖకు సూచించారు.వర్షా కాలంలో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి మండల కేంద్రం పరిధిలో ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి రైతు వేదిక వద్ద రేపు సాయంత్రం 5 గంటలకు జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి కనీసం 300 మంది రైతులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గంభీరావుపేటలో కరీంనగర్ పాల డైరీ చైర్మన్ గా గంట రమేష్...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 23 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కరీంనగర్ పాల డైరీ ఎన్నికలను సోమవారం నిర్వహించారు అధ్యక్షులుగా గంట రమేష్ డైరెక్టర్లుగా రాజేందర్ రెడ్డి,గంట శ్రీనివాస్, బరిగల మహేష్, కొంకటి నర్సింలు, గుడికాడి రాములు, మాదుగుల సంజీవ్, బోయన్న గారి లింగం,లక్కిరెడ్డి సుభాష్ రెడ్డి, ముత్యంరావు, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన గంట రమేష్ మాట్లాడుతూ డైరీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తనపై నమ్మకంతో ఇచ్చిన ఇంత పెద్ద బాధ్యతను వమ్ము చేయకుండా అందరి సూచనల మేరకు పని చేస్తానని తనకు తోటి సభ్యులు సహకారం అందించాలని పాడి రైతులకు అన్ని విధాల అందరి సహకారంతో డైరీ ని ముందుకు తీసుకెళ్తానని రైతులకు అండగా ఉంటానని తెలుపుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు

# ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా తొండి మాటలతో రైతులను మోసం చేయటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదు

**- పోకల వెంకటేశ్వర్లు**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

(తెలంగాణ పత్రిక) జూన్ 23 గరిడేపల్లికాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలలో, రైతు భరోసా గాని, రుణమాఫీ గాని,పూర్తిగా రైతులందరికీ అమలు చేయకుండా, అమలు చేసినట్లుగా తొండి మాటలు చెప్పటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అమలు చేయక పోవడం వలన ఇంకా కొన్ని వేల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని,అయినా కూడా రుణమాఫీ పూర్తి చేసినట్టుగా చెప్పుకోవడం, అలాగే రైతు భరోసా పైసలను తాను అధికారంలోకి వచ్చిన తర్వాత పోయిన వానాకాలం ఒక కారు అందరి రైతులకు కూడా రైతు భరోసా వేయలేదని, వేసంగి కారుకి కేవలం మూడున్నర ఎకరాల రైతుల వరకే రైతు భరోసా వేసి మిగతా రైతులకు వేయకుండా మోసం చేసినారని, ఇప్పుడు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని ఉద్దేశంతో రైతుబంధు వేస్తున్నారని పాలకులకు ఇది తగదని, పాలకులకు ఒక స్పష్టమైన విధానం వుండాలని,చేస్తే చేస్తమనాలి తప్ప, ఆశలలో ఉంచటం మంచిది కాదని, రుణమాఫీ లో రెండు లక్షలు పైన తీసుకున్న పై పైసలు చెల్లిస్తే ప్రభుత్వం వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామని సాక్షత్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు కూడా అమలు కాలేదని, రైతులు కూడా మీరు రుణమాఫీ చేస్తామన్న రెండు లక్షలు రూపాయలు మాత్రమే అడుగుచున్నారు తప్ప వేరే ఏ గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా, రుణమాఫీ 2 లక్షల రూపాయలు వరకు చేసి,అలాగే యాసంగి ఎవరికైతే రైతులకు రైతు భరోసా వేయలేదో, వారందరికీ రైతు భరోసా పైసలను వారి ఖాతాలలో జమ చేసిన తర్వాత తాము ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చినామని చెప్పుకుంటే బాగుంటుందని, దానిని ప్రజలు రైతులు కూడా హర్షిస్తారని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ ని పూర్తిగా అమలు చేయలేక చతికల పడటం బాధాకరమని, గత పాలకులు అప్పులు చేయటం వల్ల మేము ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక పోతున్నామని చెప్పుకోవడం ఇంకా బాధాకరమని, ఎన్నికల సమయంలో రాష్ట్ర రాష్ట్ర ఆదాయం, అప్పుల పై అవగాహన లేకుండా వాగ్దానాలు ఎలా చేశారని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా




ప్రజలకిచ్చిన 6 ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, నర్సింహారావు,తిరపయ్య,పంగ సైదులు, ఈశ్వరా చారి, షైక్ నబిసాహెబ్, పీరిసాహెబ్, వెంకటేశ్వర్లు, అచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షునిగా బండి సదానంద






మందమర్రి టౌన్ జూన్ 23 (తెలంగాణ పత్రిక ) మందమర్రి పట్టణంలో ని ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మొయ్య రాంబాబు మరియు వారి యూనియన్ గౌరవ సభ్యులు ఓనర్స్ మరియు డ్రైవర్స్ అందరూ కలిసి దాదాపు ఐదు వందల మంది పెద్ద ఎత్తున ఆటో లతో కదిలి వచ్చి మందమర్రి పట్టణం లోని ఇందు గార్డెన్ లో బండి సదానందం యాదవ్ ని పెద్ద మొత్తం లో దండలు శాలువతో సన్మానించి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది..

# పాలిటెక్నిక్ ప్రవేశాల షెడ్యూల్ విడుదల...

**- నేటి నుండి పాలిసెట్ - 2025 స్లాట్ బుకింగ్...**
**- ఈ నెల 26వ తేదీ నుంచి ధ్రువ పత్రాల పరిశీలన,వెబ్ ఆప్షన్ల నమోదు**
**- జూలై 4వ తేదీన తొలి విడత సీట్ల కేటాయింపు**
**- పెరిగిన రెండు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు**
**-ప్రైవేట్లో తగ్గిన రెండు పాలిటెక్నిక్ కళాశాలలు**
**- మొత్తంగా ఈసారి తగ్గిన సీట్లు 1,836**

నంగునూరు, జూన్ 23 (తెలంగాణ పత్రిక):మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల 26 తేదీ నుంచి 29 తేది వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. రెండు విడతల్లో కౌన్సిలింగ్ పూర్తికానుంది. ఈ మేరకు పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ను ప్రవేశాల కన్వీనర్ దేవసేన విడుదల చేశారు. ఈ సంవత్సరం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులలో రెండు ప్రభుత్వ కళాశాలలు కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. దాంతో ప్రభుత్వ కళాశాలలు 57 నుంచి 59 కి పెరిగింది. అదే సమయంలో రెండు ప్రైవేట్ కళాశాలలు తగ్గిపోయాయి. వాటి సంఖ్య 57 నుంచి 55 కు పడిపోయింది. గత విద్యా సంవత్సరం(2024-25) మొత్తం 30,468 సీట్లు ఉండగా... అందులో 20,819(68 శాతం) భర్తీ అయ్యాయి. కొత్తగా వచ్చిన రెండు కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా కింద 42 సీట్లు కలుస్తాయి. కొత్త కళాశాలల్లో ఒక్కో దాంట్లో మూడు బ్రాంచీలలో 180 సీట్ల చొప్పున మొత్తం 360 అందుబాటులోకి రానున్నాయి. ఈసారి మొత్తం 28,632 సీట్లు ఉంటాయి. గత ఏడాదితో పోలిస్తే 1,836 సీట్లు తగ్గాయి. పాలిటెక్నిక్ లలో యాజమాన్య కోటా ఉండదు. వంద శాతం కన్వీనర్ కోటా కిందే భర్తీ చేస్తారు. జులై 30 నాటికి స్పాట్ ప్రవేశాలు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ స్లాట్ బుకింగ్ విధానంలో జరుగుతుంది. టీజీ పాలిసెట్- 2025 ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలన కోసం ఆన్ లైన్ లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా 32 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిద్దిపేట జిల్లాలో నంగునూరు మండలంలోని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో హెల్ప్ లైన్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈనెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి స్లాట్ బుక్ చేసుకోవాలి. తమకు అనుకూలమైన పాలిసెట్ హెల్ప్ లైన్ సెంటర్ ను స్లాట్ బుకింగ్ లో ఎంపిక చేసుకోవాలి. ఈ స్లాట్ బుకింగ్ కొరకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.300లు, ఇతర విద్యార్థులు రూ.600 లు చెల్లించాల్సి ఉంటుంది.ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకొన్న విద్యార్థిని విద్యార్థులు ఈనెల 26వ తేది నుండి 29వ తేదీ వరకు స్లాట్ బుకింగ్ లో ఎంచుకొన్న పాలిసెట్ హెల్ప్ లైన్ సెంటర్ లో కౌన్సిలింగ్ కు హాజరు కావాలి. కౌన్సిలింగ్ కు వెళ్లేటప్పుడు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు జతల జిరాక్స్ ప్రతులు తీసుకెళ్లాలి. తీసుకు వెళ్లాల్సిన ధ్రు వపత్రాలు:

- పాలిసెట్ - 2025 ర్యాంక్ కార్డ్.
- పాలిసెట్ - 2025 హాల్ టికెట్
- ఆధార్ కార్డు
- ఎస్.ఎస్.సి. మెమో
- 4 నుండి 10వ తరగతి కి సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు
- టీసీ ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్
- ఆదాయ ధ్రువీకరణ పత్రం.
- కుల ధ్రువీకరణ పత్రం.
- ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రం.

మరిన్ని వివరాలకు %ఫ్ట్రజూం:7/స్త్రజూశీశ్రీఎఎవ్.అఱఎ.అఱ% వెబ్సైట్ ను సందర్శించాలని రాజగోపాల పేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు.

తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్...
ఈనెల 24 నుంచి 28 వరకు: ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ల బుకింగ్
26-29 వరకు: ధ్రువపత్రాల పరిశీలన
26 నుంచి జులై 1 వరకు: వెబ్ ఆప్షన్ల నమోదు
జులై 4న: సీట్ల కేటాయింపు
జులై 4%-% 6 వరకు: వెబ్సైట్ ద్వారా ఫీజు చెల్లించి... సెల్ఫ్ రిపోర్టింగ్
రెండో విడత కౌన్సెలింగ్ షెడ్యూల్...
జులై 9-10 వరకు: ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ల బుకింగ్
జులై 11వ తేదీ: ధ్రువపత్రాల పరిశీలన
11%-%12 వరకు: వెబ్ ఆప్షన్ల నమోదు

# మహిళల రక్షణ అంశాలపై అవగాహనా కల్పించిన పోలీసులు

గజ్వేల్ , జూన్ 23, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లకుదారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సోమవారం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, సోషల్ మీడియాకు ఎంత దూరం వంటి అంశాల గురించి పోలీసులు అవగాహనా కల్పించారు. ఈ షీ టీమ్ పోలీసులు మాట్లాడుతూ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత తమకు ముఖ్య బాధ్యతన్నారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో




పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ నరసింహులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

మల్లాపూర్ జూన్ 23 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న 20 మంది సోమవారం రోజు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి కలిసి కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రేగుంట మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, దేవయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా తిరుపతి, అంజయ్య,గంగాధర్, నరేష్, నారాయణ, డీలర్ నర్సయ్య, మోహన్, గంగారెడ్డి, బుచ్చిరెడ్డి, అశోక్, క్రాంతి, శ్రీను నర్సిరెడ్డి, కిరణ్, రాములు మల్కయ్య అందం రాజేష్ కాంగ్రెస్



పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చందా సతీష్ దశదినకర్మల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి జూన్ 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు,నారాయణపురం, గ్రామ నివాసి,చందా సతీష్, ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నారాయణపురం,లోని (సతీష్) స్వగృహంలో జరిగిన దశదినకర్మల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ తండ్రి చందా వెంకటేశ్వరరావు, సోదరులు చందా మోహన్, చందా రమేష్ కుటుంబ సభ్యులతో పాటు డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు, రామారావు, చందా లక్ష్మీనారాయణ, బొందిల శేషగిరి, వజ్జల రాము, వనమా సత్య శ్రీనివాసరావు,



వనమా సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 23 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి: భారతదేశాన్ని విడగొట్టే 370 జీవోను వ్యతిరేకిస్తూ పోరా టం చేసి భారతసమాఖ్య విఘాతాన్ని అడ్డుకునే ప్రయత్నంలో ప్రాణాలు వదిలిన మహానాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సీతారాంపురం లో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అ ర్పించారు. నాడు శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్న కలలను నేటి ప్రధాని నరేంద్ర మోదీ 370 జీవోను రద్దు చేసి నెరవేర్చారని గుర్తు చేశారు. బీజేపీ. పార్లమెంట్ కోకన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు శక్తి కేంద్ర ఇంచార్జ్



మాలోత్ మహాలక్ష్మి, వినోద్ కుమార్. దినేష్. లక్ష్మణ్ లక్ష్మ. హేమీ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

**-వ్యవసాయ అధికారి ఝాన్సీ**

వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 23 (తెలంగాణ పత్రిక):రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం



అధికారులతో సమావేశం నిర్వహించారు. పిఎసిఎస్ పరిధిలో యూరియా, ఫర్టిలైజర్ నిలువలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్ టౌన్, జూన్ 23(తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలనుపురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు.శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి అన్ని మతాలు, కులాల ప్రజల హక్కులను సాధించడానికి, కాపాడడానికి బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, ముక్కలుగా కనిపించని గొప్ప భారతదేశాన్ని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని,బిజెపి మోడీ ప్రభుత్వం ఆయన చూపిన బాటలోనే కొనసాగుతుందని తెలిపారు.

# వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**- వేములవాడ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో.**



వేములవాడ, జూన్,23, తెలంగాణ పత్రిక.కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్మృతి దివస్ కార్యక్రమం పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ గొప్ప దేశభక్తుడు, దూరదృష్టి గల నాయకుడు, విద్యావేత్త, మనందరికీ స్ఫూర్తిదాయకమైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు మనం ఈరోజు ఇక్కడ సమావేశమయ్యాం.దేశంలో 'రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు' అనే చట్టాన్ని తిరస్కరించి, అఖండ భారతదేశం కోసం 1953 జూన్ 23న తన జీవితాన్ని అర్పించిన పుణ్యాత్ముడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ.దేశంలో అన్ని మతాలు, కులాల వారు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందాలని.దేశంలో రాజకీయ, సామాజిక న్యాయం అవసరమని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చెప్పేవారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వం గత దశాబ్దంలో దేశంలోని అన్ని మతాలు, కులాల వారికి సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసింది. అని అన్నారు.ఈ కార్యక్రమంలోస్టేట్ కౌన్సిల్ మెంబర్ కిస్టస్వామి , రేగుల రాజ్ కుమార్ , కట్కం శ్రీనివాస్ ,,అన్నం నరసయ్య కోలమారుతి, మామిండ్ల లక్ష్మీరాజం ముదాంశంకర్, గుంటి కనకయ్య జవ్వాజీ శేఖర్, సగ్గు రాహుల్,, కీసర యశ్వంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద పాఠశాల విద్యార్థులకు చేయూత

**- లైఫ్ కేర్ మెడికల్ యాజమాన్యం**

మల్లాపూర్ జూన్ 23 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 25 మంది నిరుపేద విద్యార్థులకు సోమవారం రోజున అదే గ్రామానికి చెందిన లైఫ్ కేర్ మెడికల్ యాజమాన్యం స్వచ్ఛంద సేవకుడు తోకల రాజు తన వంతు సహాయంగా పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్ , పెన్నులు , పెన్సిల్లు స్వంచందంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, విడిసి చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, రైటర్ గంగుల శ్రీనివాస్, సభ్యులు గాండ్ల శ్రీనివాస్, పీట్ల సాయిరాం, గంగుల జగదీశ్వర్, ఎల్ల అనిల్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, బబ్బూరి రాజేందర్, సుమిత్రదేవి, స్రవంతి, నందిని తదితరులు పాల్గొన్నారు.



ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన తోకల రాజును పలువురు అభినందించారు.

# గంజాయి వద్దు.. ఆరోగ్యమే ముద్దు..!





**- పవన్ ,ఎక్సైజ్ సిఐ హుస్నాబాద్**

**- హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం.**

హుస్నాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం మాదకద్రవ్యాల నిరోధక వారోత్సవాలలో భాగంగా స్థానిక ఎక్సైజ్ సీఐ పవన్ మరియు ఎక్సైజ్ ఎస్సై రూప ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో విద్యార్థులు సమాజంలో అందరినీ అవగాహన కల్పించాలని అలాగే మాదకద్రవ్యాలను సరఫరా చేసిన నేరంగా పరిగణించి కేసు చేయబడుతుందని విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు చదువు పైననే శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్టు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు గాని మీ గురువులకు గాని చెప్పి మాదకద్రవ్యాల నిరోధానికి సహకరించవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి, కాలేజ్ మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు పరిషవేణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నైనా దేవి, కుమారస్వామి, విజయ, డాక్టర్ సబీ ఫాతిమా, డాక్టర్ చంద్రమౌళి, సుధా మాధురి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి...





**- ప్రకృతిని ప్రేమిద్దాం - చెడు వ్యసనాలకు దూరంగా ఉందాం.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్.**

ఇల్లంతకుంట జూన్ 23 తెలంగాణ పత్రిక మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యార్థులు,పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతిని ప్రేమిస్తు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థిని విద్యార్థులు భాగస్వామ్యం కీలకమని, మాదకద్రవ్యాలు వలన కలుగు అనర్థాలపై కుటుంబ సభ్యులకు,స్నేహితులకు,గ్రామాల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు చెట్లు నాటుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అలవాటు చేసుకోవలన్నారు.విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం వారితో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా ఎస్పీ. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ మొగిలి, టాస్కోర్స్ సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు అశోక్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదుగుల కుంట చెరువు మింగేస్తున్న ఇటుక బట్టీలు...





**- అధికారులు కళ్ళు మూసుకున్నారా**

డోర్నకల్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)మహబూబాబాద్ జిల్లాలోని గిరిపురం గ్రామ రెవెన్యూ ఇటుకల గడ్డ తండా శివారులో ఉన్న మోదుగుల కుంట చెరువు కబ్జా కోరల్లో చిక్కుకుంది. అధికారం అండ ఉంటే అరాచకానికి హద్దు లేదు అన్నట్లుగా, కొందరు ఇటుక బట్టీ యజమానులు చెరువులోని సారవంతమైన రేగడి మట్టిని విచ్చలవిడిగా తోడేస్తున్నారు. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో చెరువును లోతుగా తవ్వేసి, మట్టిని అక్రమంగా తరలిస్తున్నా, అధికారులు మాత్రం కలెక్టర్ కలలోకి రారూ అన్నట్లుగా చేష్టలుడిగి చూస్తున్నారు. దీని వెనుక పెద్దల హస్తం ఉందని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఈ అక్రమ తవ్వకాల వెనుక గ్రామానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు ఉన్నారని తెలుస్తోంది. భూ యజమానులకు ఏమాత్రం తెలియకుండా, వారి అధికారం చూపించి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ప్రతి ట్రిప్పు మట్టికి రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు వసూలు చేస్తూ, వీరు చేతులు దులుపుకుంటున్నారు అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ బట్టీ యజమానులు అంత మా ఇష్టం, ఎంత లోతుకైనా తవ్వుతాం అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని, వారి ధైర్యానికి అంతులేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో మోదుగుల కుంట చెరువు పూర్తిగా నాశనమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిండితేనే కదా ఊరు బాగుండేది అన్న సామెతను గుర్తు చేసుకుంటూ, అధికారులు తక్షణమే స్పందించి, ఈ అక్రమాలను అరికట్టి, చెరువును కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ





కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 23 . కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధులు చెక్కులను పంపిణీ చేశారు. ఉమ్మడి మండలాల 22 మంది 8లక్షల 600 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .....యువత ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. మంచినీటిని అధికంగా త్రాగి ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ లోపల ఇంటి నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. మాజీ ముఖ్యమంత్రిలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కుటుంబంలో ఉన్నవారికి ఇండ్లు రద్దు చేయబడునని అన్నారు. గత ప్రభుత్వంలో గృహలక్ష్మి ప్రోసిడింగ్ కాపీలను ఇచ్చిన వారికి కలెక్టర్ ద్వారా ఇప్పుడున్న ప్రభుత్వానికి ఇందిరమ్మ పేరు మీద మార్పు చేసి మంజూరు కొరకు 34 మంది లబ్ధిదారుల జాబితాను పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ గంగాధర్ ఎంపీఓ చందర్ సహకార సంఘం చైర్మన్ కూచి సిద్దు మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ పుప్పాల శంకర్ మాజీ ఎంపీపీ పవన్ డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ మాజీ సర్పంచ్ లు పత్తి లక్ష్మణ్ ఏజాజ్ ఖాన్ వర్ని శంకర్ బర్ల మధుకర్ మైనార్టీ నాయకులు జుబేర్ మండల మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎంఎ హకీం మైనార్టీ నాయకులు జుబేర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాములు గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన బోనగాని యాదగిరి గౌడ్

నర్సంపేట జూన్ 23 తెలంగాణ పత్రిక రేగొండ మండలంజూబిలీ నగర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రాములు గౌడ్ దశ ఖర్మ కార్యక్రమం ఆయన స్వగృహం లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై న తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ రాములు గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల నాయకులు పులి మోహన్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, భూపాల్ పల్లి జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ బతిరుపతి గౌడ్, సిని యాక్టర్ తాళ్లపెల్లి దామోదర్ గౌడ్, ఆకుల భద్రయ్య గౌడ్,బుర్ర రవీందర్ గౌడ్, సారయ్య గౌడ్, ఆకుల రజిని కాంత్ గౌడ్, చుక్క రాజు గౌడ్, మేరుగు దేవేందర్ గౌడ్, చుక్క రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వీణవంక ప్రతినిధి, జూన్ 23( తెలంగాణ పత్రిక) వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 19 గ్రామాలలో 39 మంది లబ్ధిదారులకు 14 లక్షల 74 వెయ్యిలు రూపాయల చెక్కులు రావడం జరిగింది.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,టీపీసీసీ సభ్యులు కర్ర భగవాన్ రెడ్డి, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, సిద్దపల్లి మహిపాల్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్, పంజాల సతీష్,డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి,పోతరవెన సతీష్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,కర్ర తిరుపతి రెడ్డి, మండలగట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరాచక శక్తుల ఆగడాలను అడ్డుకుంటే పోలీసులపై అవినీతి ముద్ర వేస్తారా

**- పోలీసులపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు దురదృష్టకరం**

**- తెలంగాణ పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. గోపిరెడ్డి**

జగిత్యాల జిల్లా(తెలంగాణ పత్రిక) జూన్ 23జగిత్యాల జిల్లాలోని రాజారాం పల్లిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశంలో చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.లంచం తీసుకోకుంటే పోలీసులకు నడవదని, పోలీసులేమీ శుద్ధపూసలు కాదని, తెల్లారి లేస్తే బల్లకింద చెయ్యి పెట్టకుండా వారికి నడవదని, మనం వాళ్లకు భయపడాల్నా, వాళ్ళు మనకు భయ పడాల్నా తేల్తదని, సమాజంలో జరుగుతున్న దందాలపై మా నాయకులు దృష్టి పెడితే ఒక్క పోలీసూ విధుల్లో ఉండరు అని బెదిరింపు ధోరణిలో మాజీ మంత్రి ఈశ్వర్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.గోపిరెడ్డి అన్నారు.సోమవారం గోపిరెడ్డి మాజీ మంత్రి ఈశ్వర్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.దందాలను అరికట్టడంలో, అవినీతిని కట్టడిచేయడంలో, శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు అంకిత భావంతో పనిచేస్తుందన్నారు. ఆ క్రమంలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారనీ తెలిపారు. తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేశారనీ, ప్రజలకు అండగా నిలబడడంలో పోలీసు వ్యవస్థ ఎన్నడూ వెనకడుగు వేయదనీ చెబుతూ అదే సమయంలో ఎవరి బెదిరింపులకూ పోలీసు వ్యవస్థ భయపడదని చెప్పారు.మీ ప్రభుత్వంలో పనిచేసిన పోలీసులమే కదా.భారత దేశంలోనే అత్యంత సమర్థులైన పోలీసులని మీరే చెప్పారు కదా! మీ అధికారం పోగానే పోలీసులను అవినీతిపరులుగా ముద్రలు వేయడం సబబేనా. ఈ వ్యాఖ్యలు మీ రెండు నాల్కల ధోరణిని బయటపెడుతున్నాయని గోపిరెడ్డి ధ్వజమేత్తారు.మొత్తం పోలీసులను తప్పు పడుతున్న మీ ప్రజాస్వామిక ఆలోచనలను అనుమానించాల్సి వస్తుందన్నారు. పోలీసులపై, వారి కుటుంబ సభ్యులపై మీరు వేసిన ముద్ర అమానవీయమైనదని,అవినీతి పరులు ఎవరైనా ఉంటే మీరు నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.మీ అవకాశవాద రాజకీయాలకు పోలీసులను బాధ్యులను చేయవద్దని, మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలనిమాజీ మంత్రి ఈశ్వర్ కు గోపిరెడ్డి సూచించారు.

# శ్రీవెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి శ్రీ కృష్ణ యాదవ సంఘం విరాళం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 23 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి కోసం శ్రీ కృష్ణ యాదవ సంఘం 30 వేల రూపాయలను విరాళంగా అందించారు విరాళం అందుకున్న శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుడికాడి మహేష్, కోట ఎల్లయ్య, శంకర్ ,వెంకట రాములు, దశరథం, ఆంజనేయులు తదితరులు ఉన్నారు

# మాదకద్రవ్య రహిత జిల్లా కోసం ప్రజలు, యువత సహకరించాలి







**- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్**

తెలంగాణ పత్రిక (కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత పోలీస్ శాఖకు, ఇతర శాఖలకు సహకరించాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వివరాలు వెల్లడిస్తూ ఒక ప్రకటన జారీ చేశారు. యువత, ప్రజలు గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల వ్యక్తిగతంగా నే కాకుండా కుటుంబం సమాజం మరియు దేశం పైన ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని తెలిపారు. పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఆయా పోలీస్ స్టేషన్స్ లో సబ్ ఇన్స్పెక్టర్స్, సర్కిల్స్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్స్, జిల్లా కళాబృందం, జిల్లా షీ టీమ్స్ జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

**ఆసిఫాబాద్ డివిజన్ లో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమాలు..**

1. ఆసిఫాబాద్ - కోసర ఎంపీపీఎస్ పాఠశాల
2. వాంకిడి - ప్రైమరీ స్కూల్ గోయెగాన్
3. కేరామెరి - ఎంపీపీ స్కూల్ లక్మాపూర్
4. జైనూర్ - ఎంపీపీ స్కూల్ అడ్డసార,
5. సిర్పూర్ యు- ఎంపీపీ ఎస్ న్యూటర్ బి
6. లింగాపూర్- జెడ్ పి హెచ్ ఎస్ లింగాపూర్
7. రెబ్బెన - ఎంపీపీఎస్ రాళ్లపెట్
8. తిర్యాని ఆశ్రమ పాఠశాల

**కాగజ్నగర్ డివిజన్లో ఈరోజు అవగాహన కార్యక్రమాలు...**

1. కాగజ్ నగర్ టౌన్ - వివేకానంద జూనియర్ కళాశాల కాగజ్నగర్
2. కాగజ్నగర్ రూరల్ - జెడ్పిహెచ్ఎస్ చింతగూడ
3. ఇస్ గాం - ప్రాథమిక పాఠశాల
4. దహేగాం జడ్పీహెచ్ఎస్ పాఠశాల
5. పెంచికల్పేట్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల చెడ్వాయి
6. కౌటాల -ఎంపీపీఎస్ బాలేపల్లి, తాటి నగర్
7. సిర్పూర్ టి - ఎంపీపీ ఎస్ భూపాలపట్నం, లక్ష్మీపూర్
8. చింతల మానేపల్లి - ఎంపీపీ ఎస్ కర్జల్లి
9. బెజ్జూర్ - ఎంపీపీ ఎస్ లంబాడిగూడ

పైన తెలిపిన పాఠశాల లేదా కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగి నష్టాల గురించి విద్యార్థులకు ఎస్సైలు, సీఐల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎవరైనా చెడు వ్యసనాలకు లేదా డ్రగ్స్ కి అలవాటు పడితే వెంటనే 1908 లేదా 8712670551 నెంబర్ కి సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

**- మీడియాతో ఆయుష్ వైద్యుల సంఘం ఆవేదన**

కరీంనగర్ టౌన్,జూన్ 23(తెలంగాణ పత్రిక)కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగాలతో , అరకోర జీతాలు కూడా సమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని , పుట్టేడు చాకిరి చేస్తున్న , శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం, జీతాలు సమయానికి అందించకపోవడం దారుణమని , ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఏం ఆయుష్ వైద్యుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఎన్ హెచ్ ఎం నాయకులు మీడియా తో మాట్లాడుతూ గత మే నెలలో అందాల్సిన జీతం ఇవ్వలేదని, ఈ నెల అటెండెన్స్ కూడా పంపించామని, ఇంకో వారం రోజులు అయితే జూన్ నెల వస్తుందని , పిల్లల పాఠశాలలు మొదలవుతాయని ,



జీతాలు సమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బాధలు పడుతున్నామని లోగడ మంత్రులు, నాయకులు, ఉన్నత అధికారులకు మొరపెట్టుకున్న కనికరం లేకుండా పోయిందన్నారు. రేపు మాపు అంటూ అందించే జీతాలపై దాటవేత ధోరణి అనుసరిస్తున్నారని , ఖచ్చితంగా జీతాలు ఎప్పుడు వస్తాయో చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా తమ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని , సమాన పనికి సమాన వేతనం అందించి మమ్మల్ని శ్రమ దోపిడి నుంచి విముక్తుల్ని చేయాలని కోరారు.జీతాల మీద ఆధారపడిన ఉద్యోగుల జీవితాలను రోడ్డున పడే విధంగా చేయవద్దని ప్రాధేయపడ్డారు. రాబోయే జూలై నెల ఒకటో తేదీ వరకు మే, జూన్ రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని , లేని యెడల ఎన్ హెచ్ ఎం ఆఫీసు ముందు ఉద్యోగుల భార్యా పిల్లలతో కలసి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ త్యాగం మర్చిపోనిది,...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 23ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,శ్యామ్ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది.గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ఈరోజు గచ్చిబౌలి డివిజన్,గోపనపల్లి గ్రామంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు ఇతర బీజేపీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి నివాళు లర్పించి ,మొక్కలు నాటిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ని , నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, వారి స్పూర్తి తోనే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు,దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకం, విలువలు కోసం కట్టుబడిన వారి జీవితం మనకు స్పూర్తిదాయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో తిరుపతి, రంగస్వామి, మురళి, క్రాంతి కుమార్, రమేష్, జీవా, శ్రీను, సురేష్ మరియు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.



# యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన...

మంగపేట,జూన్,23(తెలంగాణ పత్రిక)మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఎస్ఐ టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో సెకండ్ ఎస్ఐ సురేష్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు.యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపల ఉన్న బాల బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు, చిత్రీకరణలు, ఇతర అనుచిత ప్రవర్తనలపై తీవ్ర శిక్షలు ఉండనున్నాయని వివరించారు. విద్యార్థులు తమను తాము ఎలా రక్షించుకోవాలో ఏమైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు పోలీసులకు ఎలా సమాచారం ఇవ్వాలో అవగాహన కల్పించారు. చట్టబద్ధమైన చర్యలు తీసుకునే విధానం, బాధితులను ఎలా రక్షించాలో వివరించారు.విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా



ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ.

**- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం.**

హుజురాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో మృతిచెందగా సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మడిపల్లి గ్రామంలోని మృతురాలు అంబాల వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి భర్త అంబాల రాజయ్య కుమారులు అంబాల కిరణ్ కుమార్ అంబాల నరేష్ కుమార్ లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ అంబాల వజ్రమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అంబాల వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరం గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సంపత్,అంబాల రాజు,అంబాల చంద్రయ్య, శనిగరపు రవీందర్, రాం సురేష్, సిరిసిల్ల కిషన్, కొలుగూరి చిన్న, కల్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్=23జూన్ రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసే కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య



ఊరుకొండ జూన్ 23 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ గ్రామంలో సోమవారం రోజు వనమహోత్సవం కొరకు మొక్కలు నాటుటకు గాను గుంతలు తీస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి వీలైనంత త్వరగా గుంతలు తీసే పనులు పూర్తి చేయుటకు, ఎక్కువ పనిగంటలు పనిచేస్తే రూ. 307/- కూలీ వస్తుందని ఎంపీడీవో కృష్ణయ్య కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది. ఊరుకొండ నర్సరీని సందర్శించి 4/7 బ్యాగ్ ఫిల్లింగ్ పనులను పరిశీలించడం జరిగింది. తర్వాత ముచ్చర్లపల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు 9 మంది లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో అన్నారు.

# 2008 డీఎస్సీ కేజీబీవీ ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 23: వనపర్తి జిల్లాలో పనిచేస్తున్న కేజీబీవీ సిబ్బందికి, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం డిఇఓ అబ్దుల్ ఘనికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వము నిధులు మంజూరు చేసినప్పటికీ జిల్లా కార్యాలయంలో జరుగుతున్న జాప్యం కారణంగా వేతనాలు చెల్లించడంవలో జరుగుతుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సర్దు బాటులో సీనియర్, జూనియర్ నిబంధనలను పాటించాలని వారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేష్, టి.తిమ్మప్ప పాల్గొన్నారు.

# పెన్షనర్లు తహాసిల్దార్ కు వినతి..




తెలంగాణ పత్రిక:జూన్ 23 ఖమ్మం స్టాపర్/ వైరాకేంద్ర ప్రభుత్వం పెన్షన్ రూల్స్ లో మార్పులను చేస్తూ చట్టం చేసిన దానికి వ్యతిరేకంగా అఖిల భారత రాష్ట్ర పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం వైరాలోని తహా సిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. వైరా మండల శాఖ అధ్యక్షులు పి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూల్స్ ను మార్పు చేయకుండా యధావిధిగా పెర్శనర్లకు డిఏ బెనిఫిట్స్ లో ఇవ్వాలని ఆయన కోరారు. సంగం పిలుపులో భాగంగా తీసివ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు మండల తాసిల్దారులకు విడత పాత్రలు అందజేయాలని పిలుపులో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ కృష్ణయ్య, సూరి, కె జగన్నాథరావు ,ఎం వాసుదాసు, ఎస్కే వలి జాన్, ఎం పెంటయ్య, జి సుబ్బయ్య, సిహెచ్ ఎస్ వి ప్రసాద్ల చల్లా కృష్ణారావు, సామినేని వెంకటేశ్వరరావు, కొంగర నాగేశ్వరరావు, జీవీ కృష్ణారావు, అరుణ, శారద, పిచ్చిరెడ్డి, భోగేశ్వరరావ్, పురుషోత్తం, కృష్ణంరాజు, సిహెచ్ కృష్ణారావు, ఎస్కే బాజీ ,రామకృష్ణ, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సంతకాల ఫోర్జరీ కానిస్టేబుల్ సస్పెండ్...



కామారెడ్డి , జూన్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసిన కానిస్టేబుల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దకొడప్గల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కాలంలో కానిస్టేబుల్ కె. రవికుమార్ బస్ వారంట్లు, ఏఎస్ఐ సంతకాలను నకిలీ చేయడంతో పాటు వాటిని దుర్వినియోగం చేశాడు. అంతేగాక, విధులకు గైర్హాజరై ఉన్నప్పటికీ పై అధికారుల పేరుతో తప్పుడు నివేదికలు పంపించినట్టు ఆరోపణలున్నాయి.ఈ వ్యవహారంపై బాన్సువాడ డీఎస్పీ సమర్పించిన నివేదికను పరిశీలించిన ఎస్పీ, ఆయన్ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రవికుమార్ దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీసులు అయినా, ఏ ఇతర ఉద్యోగులు అయినా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినా లేదా చట్ట విరుద్ధంగా వ్యవహరించినా కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.


# శాంతినగర్ గ్రామ కమ్యూనిటీ సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...



అనంతగిరి : జూన్ 23 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామస్తుల అందరి సహకారంతో ఏర్పాటు చేసినటువంటి18 సీసీ కెమెరాల ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, మండల పార్టీ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మొండి వైఖరితో రైతులకు తప్పని తిప్పలు

## - ఊరుకొండపేట బ్యాంకు ఎదుట రైతుల ఆవేదన



ఊరుకొండ జూన్ 23 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలలోని ఊరుకొండపేట గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మొండి వైఖరితో రైతులకు తప్పని తిప్పలు, రైతులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని. రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా పైసలని ఇవ్వకుండా. వారిని ఇబ్బంది పెడుతూ రేపు రా, ఎల్లుండి రా అంటూ బెదిరిస్తున్నారని మేనేజర్ కు అనుగుణంగా ఉన్నవారికి పని తొందరగా చేస్తూ. సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు కొత్తగా లోన్లు అడిగినా కూడా ఇవ్వడం లేదు. ఈ మేనేజర్ మొండి వైఖరిని కారణంగా పక్క గ్రామస్తులు, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కనీసం తమ సమస్యలను మేనేజర్ దృష్టికి తీసుకెళ్దాం అన్న వినే స్థితిలో కూడా ఉండని మేనేజర్. తాను ఒక ప్రభుత్వ ఉద్యోగి అని మరిచి తన సొంత బ్యాంకు లాగా ప్రవర్తించడం అలాగే బ్యాంకుకు వచ్చే రైతులను పట్టించుకోకపోవడం చాలా బాధ కలిగిస్తుందని రైతులు అంటున్నారు. రైతులను విడిచిపెట్టి పైరవీకార్లను ప్రోత్సహిస్తున్నట్లు పలు అనుమానాలు వస్తున్నాయి. ఇంతకుముందు కూడా ఇలాగే మేనేజర్ తమ మొండి వైఖరితో ప్రజలను, రైతులను ఇబ్బంది పెడుతున్నప్పుడు పెద్ద ఎత్తున ధర్నా చేసి తాను స్వయంగా రైతులకు క్షమాపణ చెప్పడం జరిగింది. కానీ ఇప్పుడు మళ్లీ అదే మొండి వైఖరిని మేనేజర్ చూపించడం జరుగుతుంది.ఇది ఇలాగే కొనసాగితే బీజేవైఎం మరియు బిజెపి తరపున బ్యాంకు ముట్టడించి మేనేజర్ సస్పెండ్ చేసేంతవరకు ఉద్యమాన్ని చేపడుతామని తెలియజేస్తూ. ఇలాంటి తప్పులు మల్లి జరగకుండా చూసుకోవాలని ప్రభుత్వానికి మేము కోరడం జరుగుతుందని టీ అరవింద్ గౌడ్ బీజేవైఎం తెలంగాణ యువ నాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించాలి

## - విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ ను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..



చిగురుమామిడి,జూన్23 (తెలంగాణ పత్రిక):ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బోధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యపెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో రుచికరమైన మధ్యాహ్న భోజనంతోపాటు, రెండు జతల యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.స్పోకెన్ ఇంగ్లిష్,రీడింగ్ కార్నర్, స్పోర్ట్స్ తో విద్యార్థులకు విద్యనందిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొనె శివరాం తెలిపారు.పాఠశాలలో 60మంది విద్యార్థులు ఉన్నారని,ఇద్దరూ రెగ్యులర్ ఉపాధ్యాయులు,ఇద్దరు డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయులు మొత్తం నలుగురు ఉపాధ్యాయులు ఉన్నట్లు చెప్పారు.ఈ సంవత్సరం కొత్తగా 17మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని పాఠశాలకు వస్తున్నారని సంతోషం వ్యక్త చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొనె శివరాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె పరశు రాములు,ఉపాధ్యాయులు విజయలక్ష్మి,సరళ,మంగలు ఉన్నారు.

# పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లలో ప్రభంజనం సృష్టిస్తుంది




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూన్ 23: ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు, మొదటి సంవత్సరంలో విద్యార్థిని, విద్యార్థులు ఈ సంవత్సరం అడ్మిషన్స్ బాగా ప్రభుత్వ కళాశాలలో తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి అధ్యాపకులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. పెబ్బేరు మండలంలో జిల్లా ఉన్నత పాఠశాలలో 11 కలవు. జిల్లా ఉన్నత పాఠశాల పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా ఇంటింటి ప్రచారం, కళాశాల యొక్క సదుపాయాల గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియ చేయడం జరిగిందని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి తెలియజేశారు. మా కళాశాలలోని విద్యార్థులు ఈ సంవత్సరం మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించడం జరిగిందని తెలుపుతూ, నాణ్యమైన విద్యను అందించడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని, మా కళాశాల అధ్యాపకులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా కష్టపడి, ప్రతిరోజు వివిధ గ్రామాలకు ఉదయం ఏడు గంటలకే లంచ్ బాక్స్ తో వెళ్లి అడ్మిషన్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని తెలిపారు. మా కళాశాల అధ్యాపక బృందం ఐకమత్యంతో కష్టపడ్డ ఫలితానికి ఈ సంవత్సరం, మా కళాశాలలో అడ్మిషన్లు బాగా రోజురోజుకు పెరుగుతున్నాయని సంతోషాన్ని, ఆనందాన్ని ఇంచార్జ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు వ్యక్తం చేయడం జరిగింది. కళాశాలలోని ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి గ్రూపులు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం గ్రూపులో ఉన్నాయని, అన్ని గ్రూపులలో అడ్మిషన్లు బాగా జోర్ అందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టాప్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ బోనాల పాట షూటింగ్ లో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

(తెలంగాణ పత్రిక) జూన్ 23 గరిడేపల్లి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం తెలంగాణ బోనాల పాట షూటింగ్ లో అలిరించారు. బిగ్ బాస్ నటులు భోలే, తెలంగాణ జానపద డాన్సర్లు వర్షిణి అండ్ పూజ నాగేశ్వరి లతో సూర్యాపేట జిల్లా ఉప్పలపాడు బంగారు మైసమ్మ దేవాలయం లో జరిగిన సందర్భంగా డప్పు బృందం అలరించారు.డప్పు బృందం వారిని అక్కడ ఉన్నా వారు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్, బృందం సభ్యులు కల్పనా, వీరబాబు, నాగమణి, అనురాధ, శోభన్, రాణి, సంధ్య, వెంకట్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బోనాల పాట షూటింగ్ లో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

(తెలంగాణ పత్రిక) జూన్ 23 గరిడేపల్లి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం తెలంగాణ బోనాల పాట షూటింగ్ లో అలిరించారు. బిగ్ బాస్ నటులు భోలే, తెలంగాణ జానపద డాన్సర్లు వర్షిణి అండ్ పూజ నాగేశ్వరి లతో సూర్యాపేట జిల్లా ఉప్పలపాడు బంగారు మైసమ్మ దేవాలయం లో జరిగిన సందర్భంగా డప్పు బృందం అలరించారు.డప్పు బృందం వారిని అక్కడ ఉన్నా వారు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్, బృందం సభ్యులు కల్పనా, వీరబాబు, నాగమణి, అనురాధ, శోభన్, రాణి, సంధ్య, వెంకట్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల నెరవేరిన వేళ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం

కామారెడ్డి టౌన్ ,జూన్ 23,(తెలంగాణ పత్రిక) నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్యాల సుదర్శన్ అన్నారు .మంగళవారం మండల కేంద్రంలో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. వెంటనే లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం నిరుపేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్,మాజీ ఎం. పి. పి బాల్యాల



రేఖ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, మాజి సర్పంచ్ నరసింహారెడ్డి, మద్దూరి రవి, తధితరులు ఉన్నారు.

# అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

నంగునూరు, జూన్ 23 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పేర్న రాజు కుటుంబానికి అతని చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. మగ్దుంపూర్ గ్రామం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేర్న రాజుతో కలిసి 2009-10 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సి చదువుకున్న విద్యార్థులు పాలెపు శ్రీకాంత్, వరిగంటి శ్రీకాంత్, అక్కోజు మనోజ్, గోశికొండ శ్రావణ్, బట్ట నరేష్,కడారి రజనీకర్, మంత్రి శ్రీనివాస్ కొల్పుల రమేశ్, పోతిరెడ్డి మారుతి, బట్ట స్వామి, బండారి అశోక్, అచ్చిన రాములు, బొల్లు శ్రీనివాస్, పోతిరెడ్డి కిశోర్, పలారపు భగత్ రెడ్డి, బండి ప్రశాంత్ కలిసి రూ.10,500ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని సోమవారం పేర్న రాజు కుటుంబ సభ్యులకు



అందించారు. సందర్భంగా వారు పేర్న రాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఉంటామని భరోసా ఇచ్చారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా...





**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- హన్మాజీపేట గ్రామంలో దగ్ధమైన ఇల్లును పరిశీలించిన ప్రభుత్వ విప్**

**- ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్**

**- ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ**

వేములవాడ రూరల్, జూన్,23, తెలంగాణ పత్రిక.వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగి మాజీ సర్పంచ్ గొౖరె రాజవ్వ మైసయ్య ఇల్లు దగ్ధం కాగ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దగ్ధం అయిన ఇల్లును పరిశీలించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.సెస్ అధికారులతో, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణ సహాయం కింద పరిహారం అందజేయాల్సిందిగా సూచించారు.నిత్యావసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు.ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం

**- మారుమూల గ్రామాల రోడ్ల సమస్యను పరిష్కరించాం.**

**- ప్రజారవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలి.**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 23 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ మండల కేంద్రంలోని.ఉల్వనూరు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే. ఆర్టీసీ బస్సు ప్రారంభించి టికెట్ కొని అధికారులు, నాయకులతో కలిసి బస్సులో. ప్రయాణించిన ఎమ్మెల్యే.హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ జనం. ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.




కార్పొరేషన్ చైర్మన్ సునీత. తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకై కృషి చేయాలి

కామారెడ్డి టౌన్, జూన్ 23,(తెలంగాణ పత్రిక) భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన.కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తూ వారిని స్మరించుకుంటూ ఏక్ దేశ్ మ్ దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహి చలేగా. నహీ చలేగా. ఈ నినాదం వినగానే మన కళ్ళముందు కదులుతారనీ, దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహానేత అని. 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఉద్యమించిన



మహానేత. ఆ ఉద్యమంలో అనుమానాస్పదస్థితిలో కాశ్మీర్ లో అసువులు బాశారనీ అన్నారు. నేటి ప్రధాని నరేంద్ర మోదీ 370 ఆర్టికల్ రద్దు చేసి ఆయన బలిదానానికి అంకితం చేశారని అన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలలో భాగంగా మొక్కలు నాటిన వేములవాడ రూరల్ పోలీస్



వేములవాడ రూరల్, జూన్,23, తెలంగాణ పత్రిక. మాదక ద్రవ్యాలా దుర్వినియోగంఅక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని నూకలమర్రి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థు లకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లెట్ లు తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా రక్తదాన శిబిరాలు

**- 50 వేల యూనిట్ల రక్త సేకరణమే లక్ష్యం**

**-తలసేమియా చిన్నారుల కోసం**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**




కామారెడ్డి ,జూన్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జూలై 6 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 12వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ అడ్వైజరీ బోర్డు మెంబర్ గంజి రాజమౌళి గుప్తా ల సూచనల మేరకు 29 రాష్ట్రాలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా తెలంగాణలో కూడా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో భాగంగానే మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ ల సహకారంతో హైదరాబాద్ లోని రామంతాపూర్, వనస్థలిపురంలో ఈ బుధవారం నాడు,నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సేవాదళ్ అధ్యక్షుడు ముస్తాల సాయి కృష్ణ ల ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడం జరిగిందని దేశవ్యాప్తంగా 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పొలం భూమి చెధరగొట్టి అక్రమంగా దున్నారు

కొడిమ్యాల జూన్ 23. తెలంగాణ పత్రిక. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామ నివాసిని,నేను అనగా బొక్కెన విజయలక్ష్మి భర్త కీర్తిశేషులు బొక్కెన సదానందం విషయం ఏమనగా నా భూమి సర్వేనెంబర్ 178/ఇ 0.26 గుంటలు ఒడ్డును ఎడపెల్లి సుకుమార్ మరియు బొక్కెన ఎల్లయ్య చెధరగొట్టి అక్రమంగా భూమి దున్నారు, నేను వెంటనే కోర్టును ఆశ్రయించడం జరిగింది, ఇట్టి భూమిపై ఓ ఎస్ నెంబర్ 155 ఏ ఎఫ్.2024 మొదటి అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జగిత్యాల యందు కేసు నడుస్తుంది, నేను బ్రతుకుతెరువు వ్యవసాయ కూలిగా పనిచేస్తున్నాను నాకు ఇద్దరు కుమారులు వారు జీవన ఉపాధి రీత్యా ఒకరు హైదరాబాదులో మరియు ఇంకొకరు దుబాయిలో పనిచేస్తున్నారు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొడిమ్యాల ఎమ్మార్వో ఆఫీస్ మరియు మేక సురేష్ వీఆర్ఏ అని వ్యక్తులు పెద్ద మొత్తంలో నడిపిస్తున్నారు భూమి పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేశారు,ఇట్టి భూమికి (సర్వే నెంబర్ 178/ఇ 0.26 గుంటలు) ఎటువంటి లావాదేవీలు మరియు భూమి పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేయకండి అని 9/9/2024 లో ఆఫీసులో ఫిర్యాదు చేయడం జరిగింది,ఇట్టి భూమి కోర్టు కేసులో ఉండగా భూమి పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేసినందుకు కొడిమ్యాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు వీఆర్ఏ మీద మాకు అనుమానం ఉన్నది వారిని విచారించవలెను, ఇట్టి భూమి విషయంలో బొక్కిన అబ్రము, మాజీ ఎంపీటీసీ లాగల రాజేశం మరియు మాజీ ఎంపీటీసీ దుబ్బాక విమల భర్త దుబ్బాక శీను బెదిరిస్తూ ఇబ్బందికి గురి చేస్తున్నారు,కావున నాయందు దయ తలచి పూర్తి విచారణ చేసి నాకు న్యాయం చేయగలరని ప్రజావాణిలో ఫిర్యాదు చేశాను దీనిపై పరిశీలించి నాకు నా కుటుంబానికి న్యాయం చేయగలరని కోరుతున్నాం.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ది....ప్రణవ్..

హుజురాబాద్ జూన్ 22 (తెలంగాణ పత్రిక) సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన హుజూరాబాద్ మండలం 31,హుజురాబాద్ పట్టణం18,జమ్మికుంట మండలం22జమ్మికుంట పట్టణం 13,వీణవంక 39,ఇల్లందకుంట 21,కమలాపూర్ 54, మొత్తం 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.



# దాతృత్వం చాటుకున్న లక్కినేని సతీష్

కల్లూరు, జూన్ 23 (తెలంగాణ పత్రిక)లక్కినేని సత్యనారాయణ దాసు (దాసబ్బాయి), శ్రీ కృష్ణ భవాని ల జ్ఞాపకార్థం, వారి కుమారుడు లక్కినేని సతీష్ గవర్నమెంట్ స్కూల్ లో చదివే విద్యార్థులకు అందించమని 50 పలకలు, 200 పెన్సిల్స్, 100 పెన్నులు సోమవారం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి స్ఫూర్తి ఆఫీస్ నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, చింతలపూడి కృష్ణ పాల్గొన్నారు. సతీష్ దాత్రుత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.



## పోగొట్టుకున్న పాస్పోర్టు ఎవరికైనా దొరికితే ఇవ్వగలరు...



నిర్మల్ జిల్లా సోన్ మండలం లోకల్ వెల్మల్ గ్రామానికి చెందిన బుర్రి రవి అను నేను 22/06/2025 నాడు పని నిమిత్తం నిర్మల్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో నా పాస్పోర్ట్ ఎక్కడో పడిపోయింది. కావున నా పాస్పోర్ట్ ఎవరికైనా దొరికితే నా చరవాణి నంబరు (8464994337)కు సమాచారం ఇవ్వగలరు. పోగొట్టుకున్న నా పాస్పోర్టు ఎవరికైనా దొరికితే నాకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వగలను.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్ సారథ్యంలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ**

**- ఇంట్లో ఇల్లాలి సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్టే**

**- తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్**

**- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు- ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్**

**- ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి - కార్యదర్శి నాగిరెడ్డి**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 23పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగాఅర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్ అన్నారు. వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి సమక్షంలో వలంపట్ల.జోజమ్మ , మేక.సుమలత లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు... ఆమనగల్లు గ్రామాన్ని పేదల గ్రామంగా గుర్తించి 100 కు పైగా ఇండ్లు మంజూరు చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, సాధికారతకు కాంగ్రెస్ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ డబుల్ బెడ్రూం ఇళ్లంటూ తొమ్మిదిన్నరేళ్లలో గ్రామంలో ఒక్కరికీ ఇళ్లు కేటాయించకుండా మోసం చేసిందని, ప్రజాపాలనలో పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఇంటి ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్టేనని, అందుకే ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి దశలవారీగా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు.మొదటి దశలోపునాదులు తీసి బేస్ మెంట్ నిర్మిస్తే లబ్ధిదారులకు 1 లక్ష రూపాయలు అందజేస్తుందని, బేస్ మెంట్ దశలో రూ. లక్ష, గోడలు కట్టిన తరువాత రూ.1. 25 లక్షలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.1.75 లక్షలు,ఇల్లు పూర్తయిన తరువాత రూ.లక్షను ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి,మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మాజీ వార్డ్ నెంబర్లు మెరుగు జానీ, పెరుమాళ్ళ రమేష్, బంటు సైదులు. ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు కోల పెద్ద సైదులు,



సీనియర్ నాయకులు మేక మాణిక్యం, సైదులు,గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య,ఆమనగల్లు మత్స్యశాఖ డైరెక్టర్ చింతకాయల వీరేందర్, పెరుమాళ్ళ జోజి, అవిరెండ్ల సతీష్, పెరుమాళ్ళ.కవిరాజ్, కోల నర్సయ్య,బంటు రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 23 (తెలంగాణ పత్రిక): జిల్లా కలెక్టర్ కె.హైమావతి జిల్లా కోర్టులోని జిల్లా జడ్జి రమాదేవిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తరుణంలో సోమవారం జిల్లా కోర్ట్ భవనంలోని జిల్లా జెడ్జి ఛాంబర్ లో జిల్లా జెడ్జి రమని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఇరువురు జిల్లాకు సంభందించిన పలు విషయాలపై కాసేపు చర్చించారు.

## క్రీడాకారులు ఆటలలో ప్రతిభను కనబరిచి జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలపాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి,జూన్23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ వారి ఆదేశాల అనుసారము తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్, ప్రాంతీయ క్రీడ పాటశాల, కరీంనగర్ ఆదిలాబాద్ లో 20 బాలురు మరియు 20 బాలికలు చొప్పున 2025-26 సంవత్సరానికి గాను నాలుగవ తరగతి ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో తొమ్మిది రకాల క్రీడ పోటీలు నిర్వహించి ఉత్తమమైనటువంటి పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలలో ఒకటి మరియు రెండవ జూలై రోజున అకీంపేట్ స్కూల్, హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తారని తెలిపినారు. రాష్ట్ర స్థాయిలో కూడా మన జిల్లా బాలురు బాలికలు ఉత్తమ ప్రతిభ




చూపించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఇందిరాగాంధీ స్టేడియంలో మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి, తాసిల్దార్ కామాఉపాధ్యాయు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ హీరలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## .బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీకి మెమోరండం అందజేత



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 23 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ గారికి మెమోరండం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాల్లో గ్రామ పంచాయతీలో సెక్రటరీ లకు మెమొరండం ఇవ్వడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారుల్ల ఎంపికలో అవకతవకలు జరిగిందని డాబా ఉన్న వాళ్లకి భూములు ఉన్నవాళ్లకి ఇల్లు కేటాయించడం జరిగిందని ఈ మధ్యకాలంలో కలెక్టర్ మాట ఇచ్చినట్టు అనర్హులకు ఇల్లు ఇచ్చినట్లయితే మా దృష్టికి తీసుకురండి గంట లోపల ఆ ఇల్లు తీసేసి అర్హులైన వాళ్లకి ఇల్లు కేటాయిస్తామని మాట ఇచ్చిన పరంగా మాట మీద కట్టుబడి ఉండి వెంకటాపురం మండలంలో 341 ఇళ్లల్లో సుమారు 200 హనఅర్హులకు కేటాయించినట్లు తెలియజేశారు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఇందిరమ్మ కమిటీల పేరున అనహరులకు కాంగ్రెస్ కార్యకర్తలను ఎంపిక చేశారు స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రి పరిశీలించి సూచించిన వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని నిజమైన పూరి గుడిసెల్లో బరకాలు కట్టుకుని నివసిస్తున్నటువంటి అర్హులకు ఇల్లు కేటాయించాలని సూచించారు లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఇచ్చేంతవరకు పోరాడుతూనే ఉంటామని ప్రభుత్వానికి గుర్తు చేశారు అట్లాగే వర్షాకాలం ప్రారంభమవుతుంది గనక వీధిలైట్లు లేవు గ్రామ పంచాయతీ బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయట్లేదు తక్షణమే అన్ని గ్రామ పంచాయతీలకు ఆదేశాల జారీ చేసి శానిటేషన్ పనులు పూర్తిచేయాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు, మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూర్ లక్ష్మీనారాయణ గారు, ముడుంబా శ్రీనివాస్ గారు, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్ ,మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి , శాంతమూర్తి యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, మాజీ వార్డు సభ్యుల కిరణ్, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, ఆదినారాయణ, ఏడుకొండలు, సాంబశివరావు, రాజేష్, మోహన్ రావు, మల్లికార్జున, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జీడి మల్లేష్ బీజేపీ సీనియర్ నాయకుడు.**

హుజురాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక)పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ మాజీ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాని దివస్ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం కార్యకర్తలతో కలిసి మల్లేష్ చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఒకే చట్టం, ఒకే జెండా ఉండాలని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందాలని, తద్వారా పేదరికం లేనటువంటి భారతదేశాన్ని నిర్మించాలని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ అనేక ఉద్యమాలు చేశాడని, అతని ఆశయాలకు కనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహొసపేత నిర్ణయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నదని మల్లేష్ గుర్తు చేశారు. శ్యామప్రసాద్ ముఖర్జీ బలిధానమైన జూన్ 23 నుండి అతని జయంతి అయిన జులై 6వ తేదీ వరకు బిజెపి కార్యకర్తలు వారి బూత్ లల్లో చెట్లను నాటాలని మల్లేష్ పిలుపునిచ్చారు. చెట్లను నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించవచ్చని, రాబోయే తరాలకు పొల్యూషన్ లేనటువంటి వాతావరణం



నిర్మాణానికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రజలకు ఉపయోగపడే ఫలాలను అందిస్తాయని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోడె%శీ% రాజు, ఠాగూర్ రాకేష్, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, పుల్లూరి ప్రశాంత్, నాగపురి విజయ్, కవంపల్లి రాజేందర్, వీణవంక శివ,తదితరు పాల్గొన్నారు.

## చింతపేట కి ఇండ్లు ఇవ్వండి..

**- ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు ,**

సత్తుపల్లి,జూన్ 23 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల పరిధిలోని చింతపేట, గండిపందు, నల్లముడి జగన్నాథపురం, సీతయ్య గూడెం, చవిటీగూడెం తదితర గ్రామాలకు చెందిన ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాలకు చెందిన ప్రజలు భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ లో గత ఆరేళ్లుగా పనిచేస్తున్న ఇల్లు లేని నిరుపేదలు జాబితా ప్రభుత్వం వచ్చినా కూడా స్థానికంగా ఉన్న నాయకులు వీరు భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ లో తిరుగుతున్నారు కాబట్టి మీ ఇల్లు ఇవ్వమని చెప్పి దూరం చేస్తున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అదే విధంగా చింత పేట గ్రామంలో మంచినీటి లకు సంబంధించి ట్యాంకు గత మూడేళ్లుగా ట్యాంక్ క్లీన్ చేయటం లేదు దాని వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, దీంతోపాటు అంగన్వాడి స్కూలు లేదని, ఒక ములకలపల్లి మండలం అనేకాదు చంద్రుగొండ మండలం, ములకలపల్లి మండలం, ఇల్లందు, టేకులపల్లి, అశ్వాపురం, బుర్గంపాడు, సుజాతనగర్ తదితర మండలాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని, కాబట్టి దయచేసి రాష్ట్రప్రభుత్వం



అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇల్లు లేని నిరుపేదలకు మీరు పక్కా ఇల్లు ఇవ్వాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతూ ఈ విషయం మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఎన్సీపీ పార్టీ ఎన్డీయే మహాకూటమి తరఫున లెటర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చింతపేట గ్రామానికి చెందిన సోయం భద్రమ్మ అనారోగ్యంగా పాలైందని తెలుసుకొని ఆమెని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మణరావు, సోయం భద్రమ్మ, సోయం మోషే తదితరులు పాల్గొన్నారు.

## యువకులు రక్తదానం చేయుటకు ఎల్లవేళలా ముందుకు రావాలి...

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,జూన్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఎస్బిఐ రీజనల్ కామారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నేడు ఎస్బిఐ ప్రాంతీయ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ప్రారంభించారు. ఎస్బిఐ 71 వార్షికోత్సవ సందర్భంగా వందమందికి పైగా రక్తదానం చేస్తున్నందుకు కలెక్టర్ గారు అభినందించారు .రక్తదానం మహాదానమని ఆపదలో ఉండి రక్తం అవసరమున్నవారికి మనమందరం ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ముఖ్యంగా యువత రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు.ఈరోజు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బాన్సువాడలో కూడా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ




కార్యక్రమంలో కామారెడ్డి రీజనల్ మేనేజర్ జి వెంకటేశ్వర్లు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న , మేనేజర్ హెచ్ ఆర్ రమణ మిగతా ఎస్బిఐ అధికారులు, సిబ్బంది బ్లడ్ బ్యాంక్ సిబ్బంది హాజరైనారు.

# తెలంగాణ రైతుల శ్రేయసే మాలక్ష్యం

**- డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**




సత్తుపల్లి, జూన్ 23 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రైతుల శ్రేయసే మాలక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 15 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన పట్ల వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఎకరాకు సంవత్సరానికి 12వేల రూపాయలు రైతు భరోసా నిధులు ఇస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా నెలలు గడపకుండా కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే వ్యవసాయానికి యోగ్యమైన భూమి ఎన్ని ఎకరాలు ఉన్నా కానీ ప్రతి ఒక్కరికి రైతు భరోసా నిధులు జమ చేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతులకు పెట్టుబడి సమయంలో, పెట్టుబడి పెట్టుకోవడానికి అప్పులు తెచ్చుకోకుండా చేయూత కింద రైతు భరోసా ఇచ్చి, వారి ముఖాల్లో సంతోషం చూస్తున్న మా ఆనందం వెలకట్టలేనిది అన్నారు. భవిష్యత్తులో కూడ రైతులకి ప్రభుత్వం, మేము అండగా ఉంటాము అని తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే మట్టా దంపతులు వెల్లడించారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- మొత్తం 261 దరజాస్తుల రాక**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 23 ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 261 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 106, హౌసింగ్ శాఖకు 53, డీఆర్డీఓకు 34,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి 14, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఐదు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి నాలుగు, సెస్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ వేములవాడకు మూడు చొప్పున,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఎస్పీ కార్యాలయం, ఎస్సీ కార్పొరేషన్, అటవీశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, ఎంపీడీఓ గంభీరావుపేట, జీఎం ఇండస్ట్రీస్, జిల్లా వైద్యాధికారి, వేములవాడ రాజన్న ఆలయ ఈఓకు రెండు చొప్పున, ఎంపీడీఓ ముస్తాబాద్ కు ఒక దరఖాస్తు వచ్చింది.ఇట్టికార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన మట్టా దయానంద్




సత్తుపల్లి, జూన్ 23 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణంలో జేవిఆర్ పార్క్ ఎదురుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను, వేంసూర్ రోడ్ లో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి, అక్కడ నివాసం ఉంటున్న ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కమిషనర్, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి కోపం,ఉద్రేకాలకు దూరంగా ఉండాలి

**- ఉమాశేషారావు వైద్య**





కామారెడ్డి, జూన్ 23,(తెలంగాణ జిల్లా పత్రిక ప్రతినిధి)ప్రశాంతతకి లాజిక్కు,గుండె నిమిషానికి 72 సార్లు కొట్టు కుంటుంది. ఒక రోజుకి 7000 లీటర్లు పంప్ చేస్తుంది. మా ఇంటి నీళ్ళ ట్యాంకు 1000 లీటర్లు. అలాంటి 7 ట్యాంకుల రక్తాన్ని గుండె ఒక్క రోజులో పంప్ చేస్తుంది.ఇందులో 70% మెదడుకి వెళుతుంది. 30% మిగతా శరీర అవయవాలకు వెళుతుంది.గుండె ఒకసారి కొట్టుకోటానికి 0.8 సెకన్ల సమ యం పడుతుంది. ఈ 0.8 సెకన్ల సమయంలో 0.3 సెకన్ల సమయం సంకోచించటానికి 0.5 సెకన్ల సమయం వ్యాకో చించటానికి అంటే రిలాక్స్ కావటానికిఈ 0.5 సెకన్ల రిలాక్స్ టైమ్ లో రక్తం ఊపిరి తిత్తులకు వెళ్లి శుభ్రపడు తుం ది. ఈ రిలాక్స్ టైమ్ తగ్గితే రక్తం సరిగా శుభ్రపడదు.మీరు టెన్షన్ లో గానీ కోపంతో గానీ ఉంటే ఏమవుతుంది? మీమెద డుకిఎక్కువరక్తంఅవసరమవుతుంది. అప్పుడు గుండె తక్కు వ రిలాక్స్ అవుతుంది. 0.5 బదులు 0.4 సెకన్ల టైమ్ రిలాక్స్ అవుతుంది. గుండె ఒక బీట్ కి 0.8 కి బదులు 0.3 ం 0.4 = 0.7 టైమ్ మాత్రమే తీసుకుంటుంది. నిమిషానికి 84 సార్లు కొట్టుకుంటుంది. గుండెకి విశ్రాంతి 20% తగ్గు తుంది. రక్తం 80% మాత్రమే శుభ్రపడుతుంది.ఈ అపరిశు భ్రమైన రక్తం మీ మెదడుని మీ శరీర అవయవాలని సరిగా శు భ్రపరచలేకపోతుంది.కనుక కోపపడవద్దు, టెన్షన్ పడవ ద్దు. ఇతరులమీద కోపం, ద్వేషం బదులు మీరు ప్రేమ చూపిస్తే మీ గుండె 72 సార్లు కొట్టుకుని మీ మెదడు ప్రశాం తంగా చురుకుగా ఉంటుంది.గుండె నెమ్మదిగా ఉంటే మన సు ప్రశాంతంగా ఉంటుంది

# రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు శంకరయ్య అనారోగ్యంతో మృతి...



హుజరాబాద్ జూన్ 23 (తెలంగాణ పత్రిక) ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ హుజురాబాద్ పట్టణంలోని తన నివాసంలో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్దులతో పాటు, సమాజంలో ఉన్న వివక్ష, అణిచివేతలు, అసమానతలు రూపు మాపాలని కోరుకున్న మహోన్నతమైన వ్యక్తి అని శంకరయ్య స్నేహితులు, గ్రామస్థులు తెలిపారు. శంకరయ్య మల్యాల, బోయినపల్లి, గోపాల్ పూర్, మంథని, జమ్మికుంట, లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. పూర్వ విద్యార్థులలో ఎంతో మందిని ప్రస్తుతం పోలీసులను, ఫిజికల్ డైరెక్టర్లను తయారు చేశారు శంకరయ్య మృతి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు, సన్నిహితులు, గ్రామస్తులు తీవ్ర ద్రిగ్భాంతికి గురైయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని గ్రామస్తులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు తెలిపారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు





**- గ్రామ గ్రామాన చెట్లు నాటిన బూత్ అధ్యక్షులు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్ 23)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు భారతీయయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో , మండల అధ్యక్షులు పరశు రాం ఎడపల్లి, నాయకత్వంలో బోయినిపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, బలిదాన్ దివస్ ( పుణ్యతిని ) పురస్కరించుకొని గ్రామాల వారీగా బూత్ అధ్యక్షులు మొక్కలు నాటి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్, బోయినిపల్లి మండల ఇన్చార్జ్ దుబ్బాల శ్రీనివాస్, విచ్చేసి బోయినిపల్లి మండల కేంద్రంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ముఖ్య అతిథి దుబ్బాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్టికల్ 370 మరియు 35 %ూ% రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్ము కాశ్మీర్ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా.భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, అనిఅఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి అని కొనియాడారు.అదేవిధంగా " ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా" అని నినదించిన ధైర్యశాలి చాలా మంది యువకులకు స్ఫూర్తి ఇచ్చిన మహనీయుడు శ్యామా ప్రసాద్, అని తెలిపారు.పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నరసింహ చారి, మండల మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,బొంగొని అశోక్ గౌడ్, కొనుకటి హరీష్, స్వామి కుమార్, కిరణ్ ,వినోద్, బూత్ అధ్యక్షులు గంగాధర్ చారి , గడ్డమీది నరేష్ , రాజేంద్రప్రసాద్, కళ్యాణ అనిల్, చంద్రయ్య, బాలిరెడ్డి ,ఇల్లందుల పరుశురాములు ,జనగామ లక్ష్మణ్ ఇల్లందుల బాలయ్య, రేగుల రమేష్, గొట్ల ఐలయ్య, రాచర్ల రాజేశం, రంజిత్ , నవీన్ ,సారంపల్లి రాజు ,తిరుపతి, బ్రహ్మ ప్రసాద్, వినయ్ తదితరులు పాల్గొన్నారులి.

# ప్రజావాణి దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచాలి.!

**- స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (తెలంగాణ పత్రిక):ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సంబంధిత వివరాలను శనివారంలోగా ప్రతివారం ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అంతకు ముందు జిల్లాలో ఇప్పటివరకు ప్రజవాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా అధికారులతో రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. నేడు ప్రజావాణి కార్యక్రమానికి 186 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సంస్కృతిక కార్యక్రమాలు....



ఆమనగల్లు జూన్ 23తెలంగాణ పత్రిక :-శనివారం సాయంత్రం శ్రీ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట దేవాలయంలో కొండపైన ఏర్పాటుచేసిన కళా మండపంలోని కల్వకుర్తి పట్టణానికి చెందిన జె.ఎస్ డాన్స్ స్టూడియో విద్యార్థినిలు కూచిపూడి మరియు దాండియా అంశాలపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అద్భుతంగా ప్రదర్శించిన చిన్నారులకు ప్రశాంత పత్రాలు అందించి. గురువు శేఖర్ ని స్వామి వారి ప్రత్యేక ప్రసాదంతో షెల్లాతో సన్మానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు భారతి సన్మానం, సర్టిఫికెట్స్ అందజేశారు. చిన్నారులకు గురువు కి. చిన్నారులు చేసిన నృత్యం అద్భుతంగా ఉందని మరోసారి మేము అవకాశం ఇస్తున్నామని త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో మరోసారి మీరు తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు భారతి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ డ్యాన్స్ అవార్డు గ్రత శేఖర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాల్గొన్న ప్రతి చిన్నారితో వారి తల్లిదండ్రులతో అందరితో కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలతో ప్రత్యేక దర్శనం కల్పిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన జేఏఎస్ డాన్స్ స్టూడియో శేఖర్ మాస్టర్ . కల్వకుర్తి సూపర్డెంట్ డాక్టర్ శివరాం. డాక్టర్ యశోద భాయ్. ఆలయ కమిటీ నిర్వాహకులు డాన్స్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల కు 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదు.

**- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి.**




ఏటూరునాగారం(ములుగు) జూన్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లాలోని విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో ఉన్న దుకాణాలు మరియు వ్యాపార సముదాయాలలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే క్రమంలో ములుగు జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే దిశగా, యువతను, ప్రజలను మమేకం చేస్తూ మత్తు మాదకద్రవ్యాల పై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండేందుకు గాను విద్యాసంస్థలు ఉన్న ప్రదేశాలలో 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు మరియు మధ్యం విక్రయించకూడదు అని తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటువంటి కఠిన నిర్ణయాలు అమలుచేస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా నిబంధనలు మీరినట్లయితే అట్టి దుకాణాలు లేదా వ్యాపార సముదాయాల పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.